


www.aksharamtelugudaily.com

# సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 12 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 327 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యుల ఖరారు

చైర్మన్‌గా లచ్చుపటేల్
జాబితాకు మంత్రి సీతక్క ఆమోదం
త్వరలో వెలువడనున్న ఉత్తర్వులు



## లోక్‌సభ ఎన్నికల కోసమే కేసీఆర్..

# నీళ్ల సెంటిమెంట్!



ప్రాజెక్టులను బోర్డుకు ఇవ్వొద్దన్నదే మా విధానం
గెజిట్‌కు బీఆర్ఎస్ సర్కారే అభ్యంతరం చెప్పలేదు
బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
అవగాహన సదస్సు నిర్వహించిన మంత్రి ఉత్తమ్
'కృష్ణా ప్రాజెక్టుల'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్):**

రానున్న లోక్‌సభ ఎన్నికల కోసమే మాజీ సీఎం కేసీఆర్ నీళ్ల సెంటిమెంటును తెరపైకి తెచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించవద్దన్నదే ప్రభుత్వం విధానమని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు కేసీఆర్ ప్రభుత్వమే అభ్యంతరం చెప్పలేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని శాసనసభలో, బయటా తిప్పికొట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై కేసీఆర్ మంగళవారం నల్లగొండలో సభ నిర్వహించనున్న నేపథ్యంలో.. అందుకు ఒకరోజు ముందే ఈ అంశంపై పార్టీని నేరుగా ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టుల అప్పగింత విషయంలో

## అన్నదాతలకు తీపికబురు..!

### బలహీనపడుతున్న ఎల్ నినో..!
### మాన్‌సూన్‌లో దండిగా వానలు..!




భూమి 2023లో రికార్డు స్థాయిలో వేడెక్కింది. ఎన్నడూ లేనివిధంగా భూతాపం పెరిగింది. గత లక్ష సంవత్సరాల్లోనే 2023లో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచింది. ఎల్ నినో, వాతావరణ మార్పులకారణంగా తుఫానులు, కరువు కాటకాలు, కార్చిచ్చు తదితర కారణాలతో భారీగా భూమి వేడెక్కింది. అయితే, ప్రస్తుతం ఏర్పడిన ఎల్ నినో పరిస్థితులు ఈ ఏడాది జూన్ నాటికి బలహీనపడే అవకాశం ఉందనివాతావరణ నిపుణులు అంచనా వేశారు. దీంతో రాబోయే రుతుపవనాల సీజన్‌లో సమృద్ధిగా వర్షాలుకురుస్తాయని ఆదివారం తెలిపింది. పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడంతో ఎల్ నినో బలహీనపడడం ప్రారంభమైందని గతవారం రెండు వాతావరణ సంస్థలు పేర్కొన్నాయి.ఆగస్టు నాటికి లా నినా పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నది. భారత వాతావరణ శాస్త్రవేత్తలు సైతం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తూ వస్తున్నారు. జూన్–ఆగస్టు నుంచి లా నినా పరిస్థితులు ఏర్పడడం వల్ల గతేడాది కంటే ఈ ఏడాది రుతుపవనాలు బాగా కురుస్తాయని అంచనా వేస్తున్నారు. జూన్–జూలై నాటికి లా నినా పరిస్థితులు అభివృద్ధి చెందే అవకాశం మెండుగా ఉన్నాయని ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి మాధవన్ రాజీవన్ తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో, ఈఎన్ఎస్ఓ (ఎల్‌నినో సదరన్ ఆసిలేషన్) తటస్థంగా మారినప్పటికీ.. గతేడాది కంటే ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో పరిస్థితి మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.

### రాష్ట్రంలో భారీగా

## ఎంపీడీవోల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




# పెళ్లికి బాజా మోగింది...

మాఘం రావడంతో శుభకార్యాల సందడి షురూ
రేపటి నుంచి మంచి ముహూర్తాలు ప్రారంభం
ఎల్లుండి వసంత పంచమి.. వేలాది కల్యాణాలు
ఏప్రిల్ 26 వరకూ దాదాపు 30 శుభ ఘడియలు
ఫంక్షన్ హాళ్లు దొరక్క చాలామందికి ఇబ్బందులు
డెకరేటర్లు, ఫొటోగ్రాఫర్లు, బ్యూటీషియన్లు,
ఆర్కెస్ట్రా, షామియానాల వారికి భారీ డిమాండ్

హైదరాబాద్ –అక్షరం న్యూస్

పుష్యమాసం వెళ్లిపోయింది! 'మాఘ మాసం ఎప్పుడొస్తుందో..' అంటూ పాటలు పాడుకున్న జంటల కలలు నెరవేరే సమయం వచ్చేసింది! మాఘంలో మంగళవారం నుంచి మంచి ముహూర్తాలు ఉండడంతో.. రాష్ట్రవ్యాప్తంగా శుభకార్యాల సందడి షురూ అయింది. పెళ్లిళ్లు, ఉపనయనాలు, అక్షరాభ్యాసాలు.. ఒక్కటనేమిటి ఇంచుమించుగా అందరిళ్లల్లో ఏదో ఒక వేడుక. బంధువులు, స్నేహితులను పిలిచి ఎవరి స్థాయికి తగినట్లుగా వారు ఆ శు








### నేడు ఓటాన్ అకౌంట్

## బడ్జెట్‌పై చర్చ



## సొంతంగా 370 దాటేస్తాం!

మాకు 400 ఎంపీ సీట్లు వస్తాయని విపక్షాలే అంటున్నాయి: మోదీ
కాంగ్రెస్ అధికారంలో ఉంటే దోపిడీ
బయట ఉంటే కులమతాల చిచ్చు, ఝాబువా సభలో ప్రధాని



## ప్రాజెక్టుల వార్

ఇరిగేషన్‌పై అసెంబ్లీలో శ్వేతపత్రం..



# ప్రాజెక్టుల వార్

లోక్‌సభకు ముందస్తు సన్నాహాలు లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రాజెక్ట్ వార్ ప్రారంభించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి వేగంగా కోలుకుని పార్లమెంట్ ఎన్నికల్లో పట్టు సాధించడానికి బీఆర్ఎస్ కృష్ణా ప్రాజెక్టుల అంశాన్ని అందుకుంది. కాంగ్రెస్ పోటీగా చలో మేడిగడ్డ కు పిలుపునిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపంపై ప్రభుత్వం చలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేలకు ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ఈనెల 12వ తేదీతో ముగియనున్నాయి.

12వ తేదీన అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై శ్వేతపత్రం విడుదల, చర్చకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 13న బీఆర్ఎస్ నల్గొండలో బహిరంగ సభ నిర్వహించనుంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటుకు పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. నల్గొండ శివారులోని మర్రిగూడ బైపాస్ వద్ద నార్కట్ పల్లి -అద్దంకి హైవేకి ఆనుకుని ఉన్న స్థలంలో సభను నిర్వహించాలని నిర్ణయించారు. భారీ జనసమీకరణకు ప్లాన్..భారీగా జన సమీకరణ చేసి సత్తా చాటాలనుకుంటున్నారు.

గత ఎన్నికల్లో నల్లగొండలో బీఆర్ఎస్ పరువు పోయేలా పరాజయం ఎదురయింది. బీఆర్ఎస్ బహిరంగ సభ తలపెట్టిన రోజునే రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తేదీని ఖరారు చేసింది. దీంతో తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రాజెక్టుల అంశంపై రాజకీయ యుద్ధం తీవ్ర స్థాయికి చేరినట్లయింది. ఈ రాజకీయంలో బీజేపీ వెనుకబడిపోయింది.

# చరిత్రను కనుమరుగు చేసే కుట్ర

## రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ తోరణం, చార్మినార్ గుర్తును తొలగిస్తే ఊరుకోం: వినోద్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : క్యాబినెట్‌లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడాన్ని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఖండించారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ చిత్రాలను తొలిగించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం ఆయన తెలంగాణభవన్‌లో టీఎస్‌టీఎస్సీ మాజీ చైర్మన్ చిరుమల్ల రాజేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ రాచరిక చిహ్నాలని సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి మాట్లాడటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కాకతీయులు రాచరిక వ్యవస్థ నుంచి వచ్చిన వాళ్లు కాదని, పేదల కోసం పని చేసిన వారని చెప్పారు. తెలంగాణ వచ్చాక పదేండ్లలో కేసీఆర్ చెరువులు, కుంటలను మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కాకతీయులు అణగారిన బీసీ కులానికి చెందిన వారుగా చరిత్రకారులు చెప్తుంటారని తెలిపారు. 800 ఏండ్ల కాకతీయుల చరిత్రకు నిదర్శమైన కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామమంటూ సీఎం ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సారనాథ్ స్థూపంపై ఉన్న మూడు సింహాలు, అశోక చక్రం చిహ్నాలను భారతదేశ చిహ్నంలో తీసుకున్నారని, మరి అవి రాచరిక వ్యవస్థకు సంకేతం కాదా అని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వ్యవసాయాన్ని, తెలంగాణ భాషను, యాస ను, తెలంగాణ చరిత్రను తుడిచివేయాలని ఆంధ్రపాలకులు అనుకున్నారని గుర్తుచేశారు. సీఎం తీరును చూస్తుంటే తెలంగాణ చరిత్రను కనుమరుగు చేయాలని భావిస్తున్నట్టున్నారని అనుమానం వ్యక్తంచేశారు. ఇంకా రేవంత్‌లో టీడీపీ లక్షణాలు పోయినట్టు



అనిపించడం లేదని విమర్శించారు. కాకతీయులు పాలించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కొండా సురేఖ, సీతక మంత్రులుగా ఉన్నారని, సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వారు స్పందించాలని డిమాండ్ చేశారు.

# 20 నుంచి బీజేపీ బస్సు యాత్రలు

## ఐదు రూట్లలో 10 రోజులపాటు నిర్వహణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో ఈ నెల 20వ తేదీ నుంచి బస్సుయాత్రలు ప్రారంభించనున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. 'విజయ సంకల్ప యాత్ర' పేరుతో మార్చి 1 వరకు యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం యాత్ర పోస్టర్‌ను బీజేపీ రాష్ట్రకార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే దేశ ప్రజల్లో స్పష్టమైన ఆలోచన కనబడుతున్నదని, మరోసారి బీజేపీ సరారు రావాలి.. మూడోసారి మోదీ ప్రధాని కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు.

ప్రజల ఆశీస్సులు తీసుకోవడానికి రాష్ట్ర శాఖ ఐదు రూట్లలో బస్సు యాత్రలు నిర్వహించాలని నిర్ణయించిందని, ఈ యాత్ర ఐదు ప్రాంతాల్లో ప్రారంభమవుతుందని వివరించారు. ఈ యాత్ర రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో, మండలాల్లో కొనసాగుతుందని చెప్పారు. ప్రతి మండల కేంద్రంలో, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో రోడ్ షోలు ఉంటాయని వెల్లడించారు. ముగింపులో ఈ ఐదు యాత్రలు హైదరాబాద్‌లో కలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమ తదితరులు పాల్గొన్నారు.

యాత్ర పేరు : పార్లమెంట్ నియోజకవర్గాలు
కుమ్రంభీం యాత్ర : ఆదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్
శాతవాహన యాత్ర : కరీంనగర్, మెదక్, జహీరాబాద్, చేవెళ్ల



కాకతీయ యాత్ర : ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్
భాగ్యనగర యాత్ర : భువనగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్, మలాజిగిరి
కృష్ణమ్మ యాత్ర : మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ

# జగన్‌తో కుమ్మక్కై రాష్ట్రాన్ని దెబ్బతీశాడు

## ఏ ముఖం పెట్టుకొని కేసీఆర్ నల్లగొండ వస్తాడు?
## ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలి
## కేసీఆర్ వచ్చే రోజు నల్లగొండలో నిరసన
## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి
## కేసీఆర్ సభను అడ్డగిస్తాం
## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
## నేడు రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం

నల్లగొండ/చండూరు, ఫిబ్రవరి 11: కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని నల్లగొండకు వస్తాడని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయకుండా నల్లగొండను ఎడారిగా మార్చిన వ్యక్తి.. ఈ నెల 13న నల్లగొండకు ఎలా వస్తున్నాడని నిలదీశారు. కేసీఆర్ ముక్కు నేలకు రాసి, నల్లగొండ ప్రజలకు క్షమాపణ చెప్పి, రావాలని సూచించారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రొయ్యల పులుసు తిన్న కేసీఆర్.. రాయలసీమను రతనాల సీమ చేస్తానన్నాడని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏపీ సీఎం జగన్‌తో కలిసి బిర్యానీ తిని, కృష్ణా జలాలపై ఒప్పందాలు చేసుకొని.. తెలంగాణకు అన్యాయం చేశాడని ధ్వజమెత్తారు. ఆదివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. కేసీఆర్ జగన్‌తో కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీశాడన్నారు. ఆయన రాకను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు నల్లగొండలో నిరసన కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కుర్చీ వేసుకుని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చి మోసం చేశాడన్నారు. నల్లగొండలోని గడియారం సెంటర్‌లో పింక్ కుర్చీ, పింక్ టవల్‌ను వేసి కేసీఆర్ ఫొటోను పెట్టి నిరసన తెలియజేస్తారని.. ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేసి, అప్పట్లో కేసీఆర్ ఏం మాట్లాడాడో ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. కేసీఆర్ కుమార్తె ఇక్కడ బతుకమ్మ ఆడి, ఢిల్లీలో లిక్కర్ దందా చేసిందని ధ్వజమెత్తారు. 6 గ్యారెంటీల అమలు కోసం బడ్జెట్‌లో రూ.53 వేల కోట్లు ప్రవేశపెట్టామని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కూడా కేటాయింపులు

చేశామని చెప్పారు. ఆర్ఆర్ఆర్ పనులు నిలిచిపోవడానికి సోమేశ్‌కుమారే కారకుడని, రూ.25వేల కోట్లతో త్వరలో రోడ్డును నిర్మిస్తామని తెలిపారు.

సభను అడ్డుకుంటాం: రాజగోపాల్‌రెడ్డి

జిల్లా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికే కేసీఆర్ నల్లగొండలోసభ నిర్వహిస్తున్నాడని, ఆ సభను అడ్డుకుంటామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. ఏపీ సీఎం జగన్‌తో అంటకాగిన కేసీఆర్, కేఆర్ఎంబీ ఫైళ్లపై సంతకం పెట్టి కేంద్రానికి అప్పజెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించా రు. 2016లో చర్లగూడెం ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన కేసీఆర్, రెండేళ్లలోనే పూర్తి చేస్తానన్న హామీ ఏమైందని నిలదీశారు. ప్రజలు పార్టీలకతీతంగా కేసీఆర్ సభను బహిష్కరించాలని పిలుపునిచ్చారు.కాగా, నల్లగొండ సభను నిరసిస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తం గా కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేషరెడ్డి పిలుపునిచ్చారు.

తొక్కుకుంటూ వెళ్తాం: లింగయ్య యాదవ్

కేసీఆర్ నిర్వహించనున్న సభకు ఎవరైనా అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నిస్తే వారిని తొక్కుకుంటూ వెళతామని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం బహిరంగ సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు



# లోక్‌సభ ఎన్నికల కోసమే కేసీఆర్.. నీళ్ల సెంటిమెంట్!

ప్రభుత్వ విధానమేంటి? ఈ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్ర ఏంటన్నది ప్రజలకు తెలియజెప్పాలని నిర్ణయించింది.ఇందుకోసం సోమవారం శాసనసభలో ఈ అంశంపై చర్చ చేపట్టనుంది. దీనికి పార్టీ ఎమ్మెల్యేలను సిద్ధం చేసేందుకు ప్రజాభవన్‌లో ఆదివారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించింది. కృష్ణానది పుట్టు పూర్వోత్తరాలు, నదిపై ఉన్న ప్రాజెక్టులు, వివాదాలు, నీటి వాటాలు తదితరాలపై మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత ప్రతిపాదన, దానిపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం, ఏపీ సీఎం జగన్‌తో కుదుర్చుకున్న అవగాహన వంటి వాటిని వివరించారు. అవగాహన సదస్సులో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. కాగా, శాసనసభలో సోమవారం చేపట్టనున్న చర్చలోనూ ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇక కేసీఆర్ సభ జరిగే రోజు(మంగళవారం) ఎమ్మెల్యేలను ప్రభుత్వం ప్రత్యేక బస్సుల్లో

మేడిగడ్డ పరిశీలనకు తీసుకువెళ్లనుంది. సదస్సు ముగిసిన అనంతరం ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణా జలాలకు సంబంధించి శాసనసభలో సోమవారం స్పష్టత ఇస్తామన్నారు. నల్లగొండలో కేసీఆర్ సభ ప్రారంభమయ్యే లోపునే తెలంగాణ ప్రజలకు నిజాలు చెబుతామన్నారు. తెలంగాణ నీళ్లను ఏపీ సీఎం జగన్ కోసం కేసీఆర్.. ఏపీకి తరలించారని ఆరోపించారు. ఈ విషయాన్ని జగనే ఏపీ అసెంబ్లీలో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణకు ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ చేసిన అన్యాయమే ఎక్కువన్నారు.

## నేడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై సోమవారం చర్చ జరగనుంది. రూ.2,75,891 కోట్లతో ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కాగా, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల అమలు, వాటికి చేసిన కేటాయింపులపైనే అసెంబ్లీలో చర్చ జరగనున్నట్లు సమాచారం. పథకాల అమలుకు నిధుల కేటాయింపులు సక్రమంగా జరగలేదని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆరోపిస్తున్నారు. సరిపడే నిధులు లేకుండా పథకాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ అంశాలపైనే ప్రభుత్వాన్ని నిలదీయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ఉన్నట్లు సమాచారం. దీంతో వారికి దీటుగా సమాధానం చెప్పేందుకు కాంగ్రెస్ నేతలు సన్నద్ధమవుతున్నారు.

## సొంతంగా 370 దాటేస్తాం!

ఝాబువా, ఫిబ్రవరి 11: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 370 సీట్లకు పైగా గెలుస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తంచేశారు. పార్లమెంటులో విపక్ష నేతలు సైతం ఎన్డీయేకి ఈ దఫా 400 స్థానాలకు మించి వస్తాయని చెబుతున్నారని గుర్తుచేశారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఝాబువాలో గిరిజనులతో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో గత ఎన్నికల్లో బీజేపీకి వేసిన ఓట్ల కంటే అదనంగా 370 ఓట్లు వేయించాలని.. అప్పుడు తేలిగ్గా 370 స్థానాలు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ గిరిజనుల వ్యతిరేకి అని మండిపడ్డారు. గ్రామాలు, రైతులు, పేదలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఆ పార్టీకి గుర్తుకొస్తారని అన్నారు. 'అధికారంలో ఉంటే దోపిడీ చేయడం.. బయట ఉంటే కులం, మతం, భాష పేరిట విభజన చిచ్చు పెట్టడం దాని నైజం. తాను చేసిన పాపాల ఊబిలో తానే కూరుకుపోతోంది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి' అని దుయ్యబట్టారు. ఝాబువాకు తాను ఎన్నికల ప్రచారం కోసం రాలేదని.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అద్భుత విజయం అందించినందుకు 'సేవకుడి'గా కృతజ్ఞతలు తెలియజేయడానికి వచ్చానని అన్నారు. 2047కల్లా దేశంలో..ప్రధానంగా గిరిజనుల్లో తలసేమియా వ్యాధి నిర్మూలన/నివారణకు చేపట్టిన జాతీయ మిషన్ గురించి చెబుతూ.. దీనిని ఎన్నికల కోసం ప్రారంభించలేదని.. గిరిజనుల ఆరోగ్యం కోసమే చేపట్టామని వివరించారు. 2014కి ముందువరకు కాంగ్రెస్ ఏలుబడిలో గిరిజనులకు దేశవ్యాప్తంగా వంద గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండేవని.. గత పదేళ్లలో నాలుగు రెట్లకు పెంచామని చెప్పారు. కనీస మద్దతు ధర కల్పించే అటవీ ఉత్పత్తులను ఈ పదేళ్లలో పది నుంచి 90కి పెంచామని.. వన్ ధన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని.. 'జన్-మన్ యోజన' అమలు చేస్తున్నామని తెలిపారు. 'భూహక్కుల పరిరక్షణకు 1.75 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు 'స్వామిత్వ పత్రాలు' అందించాం. గిరిజనులకు భూహక్కులను తిరిగిచ్చాం' అని వివరించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రెట్టింపు వేగంతో పనిచేస్తోందన్నారు. ఆదివారం ప్రారంభించిన రూ.7,550 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రధాని ప్రస్తావించారు. 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి దీదీలు'గా తయారుచేయడం తన గ్యారెంటీగా పేర్కొన్నారు. మహిళా రైతులకు డ్రోన్లు సమకూరుస్తామని.. వారంతా 'నమో డ్రోన్ దీదీలు'గా వ్యవసాయ విప్లవం తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

## మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యుల ఖరారు

ములుగు, ఫిబ్రవరి 11 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా మేడారం ట్రస్ట్‌బోర్డు సభ్యులను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఖరారు చేస్తూ జాబితాను దేవాదాయ శాఖకు పంపించారు. దేవాదాయ శాఖ ఆమోదం పొంది నేడో, రేపో ఉత్తర్వులు వెలువడనున్నాయి. ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా అర్రెం లచ్చుపటేల్‌తోపాటు మరో 13 మంది సభ్యులను నియమించనున్నారు.

సభ్యులుగా ముంజాల భిక్షపతిగౌడ్, మిల్కూరి ఐలయ్య, కోడి గోపాల్, గంగెర్ల రాజారత్నం, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, యాప అశోక్, పోరిక నారాయణసింగ్, సుంచ హైమావతి, చామర్తి కిశోర్, కోరం అబ్బయ్య, ఆలెం శశిధర్, వద్దిరాజు రవిచంద్ర, అంకం కృష్ణస్వామిని మం త్రి నియమించారు. అదేవిధంగా ఎక్స్‌అఫిషియో మెంబర్‌గా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావును నియమించారు. దేవాదాయ శాఖ ద్వారా ఉత్తర్వులు వెలువడిన అనంతరం వీరంతా మేడారంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## అన్నదాతలకు తీపికబురు..!

భారతదేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 70శాతం నైరుతి రుతుపవనాలదే. వ్యవసాయ రంగానికి రుతుపవనాలే కీలకం. దేశ స్థూల జాతీయోత్పత్తి లో వ్యవసాయ రంగం వాటా 14శాతం ఉన్నది. 1.4 బిలియన్ల జనాభా ఉన్న దేశంలో సగం కంటే ఎక్కువ జనాభాకు వ్యవసాయమే జీవనోపాధిని అందిస్తున్నది. ఏప్రిల్-జూన్ నాటికి ఎల్ నినో.. ఈఎన్ఎస్ఓ-తటస్థంగా మారే అవకాశం 79శాతం ఉందని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ఇటీవల తెలిపింది.

జూన్-ఆగస్టు నాటికి లా నినా అభివృద్ధి చెందడానికి 55శాతం అవకాశం ఉందని చెప్పింది. యూరోపియన్ యూనియన్ కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ సైతం ఎల్ నినో బలహీనపడుతున్నట్లుగా పేర్కొంది. భారత వాతావరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డీ శివానంద్ పాయ్ మాట్లాడుతూ తాము ఇప్పుడేమీ చెప్పలేమన్నారు. కొన్ని పరిస్థితులు లా నినాను సూచిస్తున్నాయని వివరించారు.

## రాష్ట్రంలో భారీగా ఎంపీడీవోల బదిలీ

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా ఎంపీడీవోలను బదిలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది.

%ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 395 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది. ఇదిలా ఉండగా.. శనివారం ప్రభుత్వం 32 మంది డిప్యూటీ కలెక్టర్లతో పాటు 132 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1లో 84 మంది తహసీల్దార్లు, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

# కోర్టు పరిధిలో భూ వివాదం...

## అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు...?
## రియల్టర్లకు అప్పగించే పనిలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు..

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్):**
పట్టాదారుల నుండి భూమిని సుమారు 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న వ్యక్తికి కాదని, మరో వ్యక్తి కొనుగోలు చేసినట్లు అక్రమ పట్టాలు జారీ అయ్యాయి. బాధితుడు గొర్రె బాబు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 175 లో పట్టాదారులైన ఎండి షాలోము, అజ్మల్,అఫ్జల్,పరిధ్, బషీర్ ల నుండి 5 ఎకరాల 17 గుంటల భూమిని 1999 సంవత్సరంలో కొనుగోలు చేశాడు. అప్పటి నుండి ఈ భూమిలో కొంత భాగంలో మామిడి తోట వేసుకున్నాడు.2004 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్ వో ఆర్ పట్టా కొరకు భీమదేవరపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఇదే భూమిని స్థానికంగా ఉన్న రాచకొండ రాజు అనే వ్యక్తి పట్టాదారుల వద్ద నుండి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తను కొన్న భూమి తనకు కాకుండా వేరే వారికి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని అప్పుడున్న కలెక్టర్ ఆర్డిఓ లకు దరఖాస్తు చేయగా వారు మ్యూటేషన్ ఆపించి పట్టా పాస్ బుక్ ఇవ్వకుండా నిలిపివేశారు.ఇదే భూమి తనకు పట్టా చేయాలని కోర్టులో కేసు వేసి గత 25 సంవత్సరాలుగా న్యాయపోరాటం చేస్తున్నట్లు బాధితుడు తెలిపాడు. కోర్టులో కేసు నడుస్తుండగానే కోర్టు నుండి గాని, పై అధికారుల నుండి గాని ఏ రకమైన ఆదేశాలు లేకుండా 2021లో భీమదేవరపల్లి మండల తాహసిల్దారుగా ఉన్న పోలం ఉమారాణి, రాచకొండ రాజు కు పట్టా పాసు బుక్ జారీ చేశారని తెలిపాడు.ఆ వెంటనే రాచకొండ రాజు ఈ భూమిని మరో ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేశారని బాదితుడు తన గోడును వెళ్ళబోతున్నాడు.గత 25 సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని, ఇదే భూమి విషయంలో హనుమకొండ కోర్టులో మరో కేసు వేసి ఇంజక్షన్ ఆర్డర్



తెచ్చుకున్నారంటూ, తనను మోకపై నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.స్థానిక బిఆర్ఎస్ నాయకుడి అండ దండతోనే ఈ భూ అక్రమ బదలాయింపులు జరుగుతున్నాయని, ఈ భూమిని రియాల్టర్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని గొర్రె బాబు ఆరోపిస్తున్నాడు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి తమకు న్యాయం చేయాలని, లేకపోతే తన కుటుంబం రోడ్డున పడుతుందని గొర్రె బాబు వేడుకుంటున్నాడు.

# అంతర్ జిల్లా ట్రాన్స్ ఫార్మర్ల దొంగల అరెస్ట్



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా కు చెందిన నలుగురు స్నేహితులు విలాసాల మోజులో చెడు వ్యసనాలకు అలవాటు పడి ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయం సరిపోక నలుగురు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలని ప్రవృత్తిగా ఎంచుకుని కరీంనగర్ జిల్లానే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా అనేక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు , వ్యవసాయ బావుల విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడి పోలీసులకి చిక్కి కటకటాలపాలైనట్లు మానకొండూర్ పోలీసులు తెలిపారు. సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.....మానకొండూర్ మండలంలోని చెంజర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో గల 25 కెవిఎ డిటిఆర్ కి చెందిన ఎస్ -22 ట్రాన్స్ఫార్మర్ యొక్క 41 కిలోల రాగి వైండింగ్ కాయిల్స్ శనివారం రాత్రి 8 గంటలకు దొంగిలించబడ్డాయాని సబ్ స్టేషన్ ఏ.ఈ మెరుగు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సంఘటన స్థలాన్ని మానకొండూరు పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో శనివారం మానకొండూర్ మండలం సదాశివపల్లి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మానకొండూర్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న బలెనో కారులో ఇద్దరు ఆ వెనకాలే హోండా యాక్టీవ్ స్కూటీ పై ఒకరు పోలీసు తనిఖీలను గమనించి పారిపోయే ప్రయత్నం చేయగా అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకోగా కారులో ఒక ఇన్వెర్టర్ , వుడెన్ టేబుల్, రాగి వైరు కట్ట, స్కూటీ పై ఒక టేబుల్ ఫ్యాన్ ఉందని వాటి గురించి ఆరాతీయగా పొంతన లేని సమాధానాలు చెప్పటంతో వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి విచారించామని, విచారణలో మానకొండూరుకి చెందిన కొండ్ర ప్రనిందర్(35), కరీంనగర్ కు చెందిన నెరువట్ల వెంకటేష్(29), పార్వతం సతీష్ సంతోష్(19) నెరువట్ల అజయ్(21)అనే నలుగురు స్నేహితులు ముఠాగా ఏర్పడి కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, సైదాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ , కరీంనగర్ రూరల్, ఎల్.ఎం.డి., పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి,జూలపల్లి , సుల్తానాబాద్, సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక చోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు , వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడ్డామని, దొంగిలించిన రాగి వైరును, ఇతర సామాగ్రిని మానకొండూర్ లోని రాజీవ్ నగర్ కు చెందిన సిరిగిరి వెంకటమ్మ(55)కరీంనగర్ లోని అల్కాపురి కాలనీ కి చెందిన టేకు మల్లేశం(63)కోతిరాంపూర్ కి చెందిన లోకిని లక్ష్మి(38)లకు అమ్మేవారిమని వచ్చిన డబ్బును సమాన వాటాలుగా పంచుకుని వారి అవసరాలు తీర్చుకునేవారిమని విచారణలో వెల్లడించారని, మానకొండూరు సిఐ మాదాసు రాజ్ కుమార్ కుమార్ తెలిపారు. కరీంనగర్ , పెద్దపల్లి , సిద్దిపేట జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో వీరిపై27 కేసులు ఉన్నాయని వీరితో పాటు దొంగిలించిన వస్తువులను కొనుగోలు చేసిన ముగ్గురు వ్యక్తులపై కుడా ఐపీసి379 ,136(1) ఆఫ్ విద్యుత్ ఆక్ట్ పై పలుసెక్షన్ ల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు .పట్టుబడ్డ ముగ్గురు నిందితుల నుండి ఒక బలెనొ కారు నెంబర్ టిఎస్ 21డి7715 , ఒక నెంబర్ లేని హోండా యాక్టీవ్ స్కూటీ , ఇన్వెర్టర్ ,వుడెన్ టేబుల్ , టేబుల్ ఫ్యాన్ , 10 కిలోల రాగిని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. నిందితులైన కొండ్ర ప్రనిందర్ , నేరువట్ల వెంకటేష్ , పార్వతం సతీష్ లను శనివారం అర్ధరాత్రి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కేసును పరిశీలించి రిమాండ్ విధించి జైలుకు తరలించారని మానకొండూరు సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.అంతర జిల్లా ట్రాన్స్ఫార్మర్ దొంగలను పట్టుకునేందుకు కృషి చేసిన మానకొండూరు సిఐ రాజ్ కుమార్ మరియు పోలీసు సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు

- కీలకంగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు
- కాసులకు దాసోహం అంటున్న అధికారులు
- సామాన్యుల నిర్మాణాలకు నియమ నిబంధనలు
- బిల్డర్ల నిర్మాణాలకు అడ్డు రాని నియమ నిబంధనలు
- ఇదీ నార్సింగిలో అధికారుల, ప్రజా ప్రతినిధుల పని తీరు





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ :**
అక్రమ నిర్మాణాలు సామాన్యులపాలిట శాపం బడా నాయకులు, వ్యాపారులకు వరం పైరవీలు, బెదిరింపులు, నాయకుల, బడా మనుషుల ముసుగులో అధికారులకు ఆర్డర్లు నచ్చిన వారికి నచ్చిన విధంగా అక్రమ నిర్మాణాలను కట్టుకోవడానికి అనుమతులు నిబంధనలు ఉన్నా లేకున్నా ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదు కేవలం బడా నాయకులు, పెద్ద మనుషుల ముసుగులో ఉన్న మనుషుల మాటలే నియమ నిబంధనలు వాటినే అధికారులు అనుసరిస్తారు. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతమైతే ఎవరికి తెలియదేమో సాక్షాత్తు నగరంలో అత్యంత ఖరీదైన భూములు కలిగిన నార్సింగి మున్సిపాలిటీలో ఈ తంతు కొనసాగుతుంది. నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుపోతుంది. దీంతో స్థానికంగా భూముల ధరలకు రెక్కాలొచ్చాయి. ఇక అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు స్థానికంగా ఉన్న బడా నాయకులు తమ చేతివాటం చూపుతున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాల యధేచ్ఛగా అక్రమ నిర్మాణలు కొనసాగుతూనే ఉన్నాయి. అనుమతులు తీసుకునేది ఒక విధంగా, నిర్మాణం మరొకటి అన్న చందంగా స్థానికంగా అధికారుల, ప్రజా ప్రతినిధుల పని తీరు తయారైంది. టౌన్ ప్లానింగ్ అధికారులు మూడు రోజులు ఇక్కడ మరో మూడు రోజులు వేరే దగ్గర విధులు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు స్థానిక నాయకులు చెప్పిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా నార్సింగి మున్సిపాలిటీ మారిపోయింది. ఒక్క దిక్కు నిర్మాణాలు మరో దిక్కు పర్మిషనులు లేకుండా పబ్ లు, కన్వెన్షన్ నిర్మాణాలు ఇలానే మున్సిపాలిటీలో కొనసాగుతుంది. అక్రమ నిర్మాణం ఒక ఆనవాయితీ అన్న చందంగా మారింది. ఇందుకు నిర్మాణదారులు ఏం చేయాల్సిన అవసరం లేదు. కేవలం నాయకులు అధికారుల జేబులు తడిపితే సరిపోతుంది. అంతా అధికారులే చూసుకుంటారు. ఇలా బహిరంగంగా అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరించడం చాలా బాధకరంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముడుపుల కోసం అధికారుల తహతహ...

నార్సింగి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు సహకరించడం కేవలం ముడుపుల కోసమంటూ ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఒక్కో బహుళ అంతస్తు నిర్మాణానికి లక్షల్లో ముడుపులు అందుతున్నాయి. ఇంకె ముంది మున్సిపాలిటీలో అధికారులు అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నిర్మాణం మొదలైనప్పటి నుంచి పూర్తి చేసుకొని గృహ ప్రవేశం అయ్యే వరకు అండదండగా ఉంటున్నారు. అధికారుల కాసుల కక్కుర్తి స్థానికంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేలా ఉన్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ముడుపులపై దృష్టి తగ్గించి నియమ నిబంధనలను పాటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## బహు భాషావేత్త పీవీ నర్సింహారావ్ కి భారతరత్న రావడం తెలుగు భాష కి గర్వ కారణం

**- తెలుగు భాషా సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా భాద్యులు సామల లక్ష్మినర్సయ్య**

చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్ )
పదిహేడు భాషల్లో అనర్గళంగా మాట్లాడగల, చదువగల, రాయగల గొప్ప సాహితీ యోధుడు, మడమ తిప్పని అంకుటిత దీక్షాపరుడు, రాజకీయ రంగంలో మేలిమి ముత్యం, ఆర్థిక సంస్కరణల అపర భగీరథుడు, సాదాసీదా వ్యక్తిత్వం, ముఖ్యంగా మౌనముద్రుడు మన తెలుగు తేజం పి. వి. నరసింహారావు కి భారతరత్న అవార్డు రావడం భారత ప్రజలందరిని పులకింపజేసిందని కరీంనగర్ జిల్లా తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం తరపున పీవీ కి శతకోటి నమస్కారములు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కరీంనగర్ జిల్లా తెలుగు భాషా సంక్షేమ సంఘం జిల్లా భాద్యులు సామల లక్ష్మినర్సయ్య అన్నారు .వారి సాహితి ప్రస్తానం వెలకట్టలేనిది, ప్రతి తెలుగు వారు గర్వించదగ్గ సమయము ఇదని , ఈ సందర్భంగా మా సంఘం సభ్యులు, పండితులు, ప్రేమ్ సాగర్, శేఖర్, శ్రీనివాస్, మల్లేశం, నాగరాజు, విజయ్, తిరుపతి, అరుణ, కళావతి, వారందరు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

## తొలి త్రీ స్టార్ హోటల్ ప్రారంభోత్సవం....!

ప్రారంభించిన ఆది శ్రీనివాస్, తోట రామ్ కుమార్.







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 11 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మొట్టమొదటి త్రీ స్టార్ ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్ ని ఆదివారం నాడు వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్నారై తోట రామ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అధునాతన హంగులతో హోటల్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. నాణ్యమైన సేవలు అందిస్తూ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు మొట్టల మహేశ్ కుమార్ తో పాటు వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల అభివృద్ధి

-ప్రజలు గుర్తుంచుకునేలా ప్రజాప్రతినిధులు సేవ చేయాలి -డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.11/ అక్షరం న్యూస్**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల అభివృద్ధి జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని గంగాదేవిగుప్ప గ్రామంలో ఇటీవల పదవి విరమణ పొందిన దంతెలబోర సర్పంచ్ తెల్లం అలివేలు తోపాటు వార్డు సభ్యులకు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తమ పదవీకాలంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ, వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు. ప్రజలు జీవితాంతం వరకు గుర్తుంచుకునేలా ప్రజాప్రతినిధులు ప్రజాసేవ చేయాలని కొత్వాల అన్నారు. దంతెలబోర పాలకవర్గం సన్మాన కార్యక్రమ సందర్భంగా దంతెలబోర పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సర్పంచ్ తెల్లం అలివేలు, ఎంపీటీసీ కొండబోయిన నాగమణి, కార్యదర్శి ప్రవీణ్, మాజీ సర్పంచ్ రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు మెంటం రాము, కాంగ్రెస్ నాయకులు తెల్లం మల్లేష్, శ్రీలతారెడ్డి, సతీష్, పలిబోయిన నాగరాజు, కొర్రాజు, సురేష్, ఎల్లంకి శ్రీనివాస్, అయినంపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని నమ్మించి 3 తులాల బంగారు గొలుసు ఎత్తుకు వెళ్ళిన కేటుగాడు...!

వేములవాడ రాజన్న ఆలయంలో ఘటన.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 11 (అక్షరం న్యూస్):**
ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన వరంగల్ జిల్లాకు చెందిన వృద్దురాలును మెడలో సుమారు 30-32 స%శీ%. వయసుగల మగవ్యక్తి నలుపు మరుయు ఎరుపు రంగు గల గ్లామర్ బండి పై వచ్చి తన రూమ్ వద్ద దింపుతాను అని నమ్మించి బైక్ ఎక్కించుకొని వేములవాడలోని ఓపెన్ ఏరియా కు తీసుకెళ్ళి మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడు ను గుంజుకొని పారిపాయినాడు. బండి నెంబర్ ప్లేట్ పై 3 అని రాసి ఉన్నది , నిందితుడు మెరూన్ కలర్ డబ్బాల అంగి మరియు నలుపు రంగు ప్యాంటు దరించి ఉన్నాడు సంబంధిత వ్యక్తి ఎక్కడ కనిపించిన వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ కు 8712656413 కి సమాచారం ఇవ్వాగలరని పట్టణ సీఐ పి.కరుణాకర్ తెలిపారు...

# ఆటో రిక్షా సోదరులకు ఉచిత వాహన భీమా సౌకర్యం ఏర్పాటు

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు













**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్):**
మంచిర్యాల అసెంబ్లీ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో దక్షత ఇన్సూరెన్స్ వారి సహాయంతో తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఆటో రిక్షా డ్రైవర్లకు ఉచిత వాహన బీమా సౌకర్యం కల్పించారు.ఆ క్రమంలో చూస్తే.. జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల బాయ్స్ హై స్కూల్ లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గంలోని సుమారు 3300 మంది ఆటో రిక్షా సోదరులకు పూర్తిస్థాయి ఇన్సూరెన్స్ పాలసీని ఆరోజు కల్పించారు.ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు హాజరైనారు.దాంతో ఆటో సోదరులకు ఇన్సూరెన్స్ పాలసీని అందజేశారు.ముఖ్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ఆటో డ్రైవర్లకు జీవిత బీమా పాలసీని అమలు చేస్తూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షాతిరేకలు జోరుగానే వెల్లువెత్తుతున్నాయి.మంచిర్యాల నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పథకాన్ని సొంత ఖర్చులతో ప్రేమ్ సాగర్ రావు సహసోపేతంగా అమలులోకి తీసుకువచ్చారు.ఆ మేరకు దక్షత బీమా ఏజెన్సీతో మంచిర్యాల నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు ఆ బీమా పథకాన్ని వర్తింప చేస్తూ వారికి పాలసీ సర్టిఫికెట్లను అందజేశారు.ఆ పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన భారీ సభలో జిల్లా కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, డిప్యూటీ ట్రాన్సుపోర్టు అధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,బండారి సుధాకర్ ఆనాటి కార్యక్రమంలో సంబంధిత ఆటో కార్మికులకు బీమా పాలసీ పత్రాలను సభా ముఖంగా అందజేశారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అతి వేగంతో వెళ్లకుండా మద్యం సేవించకుండా సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ..ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తానని భరోసా ఇచ్చారు.1650 దరఖాస్తులు రాగా అందులో300 కరెక్టుగా ఉండగా 350 దరఖాస్తులు తప్పుగా వచ్చాయని మరో 350 మంది దరఖాస్తులు రాగా అందులో వారికి ఇప్పటికే ఇన్సూరెన్స్ ఉండగా వాటి కాలపరిమితి తీరగానే వారికి బీమా పథకం వర్తింప చేస్తామని తెలిపారు.అంతే కాకుండా ఆటోడ్రైవర్ లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తానని అక్కడి డ్రైవర్ల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.లైసెన్స్ లు ఇప్పించే ఏర్పాట్లు చేయాలని ఆర్టీవో అధికారులను కోరగా డిప్యూటీ ట్రాన్సుపోర్టు అధికారి పుప్పాల శ్రీనివాస్ స్పందిస్తూ ఆర్టీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్, లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు.అనంతరం డ్రైవర్లకు బీమా పాలసీలను అందజేశారు.మిగతా డ్రైవర్లు దరఖాస్తులు చేసుకోవాలని,అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని సభాముఖంగా వెల్లడించారు.ఆ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,మంచిర్యాల ఎమ్మెల్యే కే.ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్,అదనపు కలెక్టర్ మోతిలాల్,ఆర్టీవో కిష్టయ్య,ఎంవిఐ- ఆర్టీవో వివేకానంద రెడ్డి,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్‌పై పల్లిరైతు ఆగ్రహం

**వ్యాపారుల సిండికేటు.. రైతన్నకు దక్కని మద్దతు రేటు**
**అచ్చంపేట, కల్వకుర్తి మార్కెట్ యార్డుల్లో రైతుల ఆందోళన**
**వ్యాపారులు కుమ్మక్కై తక్కువ ధర ఇస్తున్నారని రాస్తారోకో**
**అచ్చంపేటలో ఫర్నిచర్ ధ్వంసం.. చైర్‌పర్సన్‌పై రైతుల దాడి**
**రీటెండర్లు వేయిస్తామనే హామీతో శాంతించిన అన్నదాతలు**



అచ్చంపేట/కల్వకుర్తి, ఫిబ్రవరి 11: 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి..' అన్నట్టుగా తయారైంది అన్నదాతల పరిస్థితి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముదామని మార్కెట్‌కు తీసుకొస్తే వ్యాపారులు కుమ్మక్కై అడ్డికిపావు శేరు అడుగుతున్నారు. పల్లి క్వింటాకు అత్యధికంగా రూ.7,060 ధర నిర్ణయించిన వ్యాపారులు.. ఒకటి రెండు క్వింటాళ్లు మాత్రమే గరిష్ఠ ధరకు కొనుగోలు చేశారు. తర్వాత రూ.4,800 నుంచి రూ.5,500 మధ్యలో ధర కేటాయించడంపై రైతులు భగ్గుమన్నారు. ట్రేడర్లు కుమ్మక్కై తక్కువ ధర ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూర్ జిల్లా అచ్చంపేట, కల్వకుర్తి మార్కెట్ యార్డుల్లో రైతులు ఆందోళనకు దిగారు. ట్రేడర్లు పల్లికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

చైర్‌పర్సన్‌ను నిర్బంధించి ఆందోళన

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కు ఆదివారం 709 మంది రైతులు 32,875 బస్తాల పల్లిని తీసుకొచ్చారు. క్వింటాకు అత్యధికంగా రూ.7,060, కనిష్ఠంగా రూ.4,816, మధ్యస్తంగా రూ.6,510 ధర నిర్ణయించారు. ట్రేడర్లు కుమ్మక్కై తక్కువ ధర ఇస్తున్నారని ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డులోని సెక్రటరీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చాంబర్‌లోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. తలుపు అద్దా లు పగులగొట్టారు. చైర్‌పర్సన్ అరుణను కొం దరు మహిళా రైతులు చుట్టుముట్టి దాడికి పాల్పడ్డారు. ఆమెను అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్బంధించి ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకొని రీ టెండర్లు వేయిస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. తనపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడిని ఆర్యవైశ్య సంఘం, కిరాణా వ్యాపారులు ఖండించారు. దాడికి నిరసనగా సోమవారం మార్కెట్‌యార్డులో కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు వ్యాపారస్థులు తెలిపారు.

కల్వకుర్తిలో రెండుసార్లు రైతన్నల రాస్తారోకో

వ్యాపారులు సిండికేట్‌గా మారి వేరుశనగకు తక్కువ ధర ఇస్తున్నారని మండిపడుతూ ఆదివారం రైతులు కల్వకుర్తిలోని హైదరాబాద్ చౌరస్తాలో ధర్నాకు దిగారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు ఆదివారం 12 వేల బస్తాలకుపైగా వేరుశనగ తరలివచ్చింది. వ్యాపారులు రహస్య టెండర్ విధానం ద్వారా అత్యధికంగా రూ.7,040, మధ్యస్థంగా రూ.6,100, అత్యల్పంగా రూ.4,806 ధర నిర్ణయించారు. ఒకటి రెండు క్వింటాళ్లు మాత్రమే గరిష్ఠ ధరకు కొనుగోలు చేసి.. ఎక్కువ మొత్తంలో రూ.4,800 నుంచి రూ.5,500 మధ్యలో ధర కేటాయించారు. నెల వ్యవధిలో రూ.2 వేల వరకు ధర తగ్గిందని, వ్యాపారులు సిండికేట్‌గా మారి నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు ర్యాలీగా వెళ్లి మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న హైదరాబాద్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. మార్కెట్ కార్యదర్శి, వ్యాపారులతో చర్చిస్తామని పోలీసులు రైతులకు నచ్చజెప్పి విరమింపజేశారు. మార్కెట్ యార్డులో వ్యాపారులు ధరపై స్పష్టత ఇవ్వకపోవడంతో రైతుల్లో అనుమానం మొదలై మళ్లీ రోడ్డెక్కారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులకు సీఐ నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు. రైతులు మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగించారు.

# సమాజానికి యువత పునాది లాంటివారు ప్రవక్త మహమ్మద్ (సఅస)

**- ఇస్లాం మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందుతారు**
**-ప్రవక్త మహమ్మద్ (స అ స) మార్గంలో పైనిస్తూ ఆదర్శ జీవితాన్ని గడపాలి**
**-జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు : సాధిక్ అహ్మద్**




**ఖమ్మం జిల్లా/ ఖమ్మం/ ఫిబ్రవరి.11/అక్షరం న్యూస్**
ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ అన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన నేడు సభ్యుల మరియు కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మనిషి ఎల్లప్పుడూ దైవ విధేయత కలిగి సమస్త చెడులకు దూరంగా ఉండి పవిత్ర జీవితం గడపాలన్నారు. సమాజానికి యువత పునాది లాంటివారు ప్రవక్త మహమ్మద్ (స అ స) మార్గంలో పైనిస్తూ ఆదర్శ జీవితాన్ని గడపాలి అన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న తెలంగాణ లీగల్ అఫైర్స్ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్ మాట్లాడుతూ ఖురాన్ దైవ గ్రంథం అని, ఇది సమస్త మానవాళికి మార్గదర్శమని దీని అడుగుజాడల్లో నడుచుకుంటు స్వీయ సంస్కరణ చేసుకుంటూ మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని పరిశుద్ధ జీవితాన్ని గడిపితే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ, మాజీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్ సభ్యులు షేక్ ఇలియాస్, అబ్దుల్ లతీఫ్, అక్బర్ మూసా, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ , షేక్ హసన్, మదార్, గఫ్ఫార్, కార్యకర్తలు తదతరులు పాల్గున్నారు.

## ఎస్సైల బదిలీలు




**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య రామగుండం కమిషనరేట్ లో పరిధిలో పలు ఎస్ఐల బదిలీలు చేస్తున్నట్టు ఐజి తరుణ్ జోషి ఆదేశాలు జారీ చేశారు అందులో భాగంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ ఎన్ శ్రీధర్ను జూలపల్లికి బదిలీ చేశారు సుల్తానాబాద్ పిఎస్ లో విధులు నిర్వహిస్తున్న అశోక్ రెడ్డిని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు

# అర్హులందరికీ ఉచిత గ్యాస్



**చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్ )**
ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద చొప్పదండి పట్టణంలోని అర్హులందరికీ ఆదివారం రోజు భారత్ గ్యాస్ (నిర్మల ఏజెన్సీ) వారి సహకారంతో సిలిండర్, గ్యాస్ స్టవ్, రెగ్యులేటర్, గ్యాస్ పైపు వారికి ఉచితంగా అందచేసినారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూకేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని,ఆ పథకాలలో ఒక దాని పేరే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన అని,ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మహిళలకు 75 లక్షల ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లను అందించబోతోంది. వచ్చే మూడేళ్లలో మహిళలకు ఈ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు అని అన్నారు . కేబినెట్ ఈ నిర్ణయం తర్వాత దేశంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 10.35 కోట్లకు పెరిగిందని,ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను 2016 లో మోడీ ప్రభుత్వం ప్రారంభించిందని,ఈ పథకం యొక్క లక్ష్యం పేద, తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలు ఎల్పీజీ సిలిండర్ ప్రయోజనం పొందవచ్చని, ఈ పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) నివసిస్తున్న మహిళలు ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ నాయకులు జిట్ట కుమార్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, కొక్కుల ప్రణీత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరో సుమన్ ను సన్మానించి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి.



**హన్మకొండ జిల్లా /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :**
నాలుగు దశాబ్దాల సినీ దిగ్గజం దాదాపు 700 సినిమాలు 10 భాషల్లో నటించిన సినీ నటుడు కేసరి సుమన్ ను హన్మకొండ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు , న్యాయవాది యర్రంశెట్టి రాఘవ రావు , శ్యామల గణేష్ లు పూల మొక్కతో ఆహ్వానించి తిరుమల శాలువతో సత్కరించి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు మహేందర్ గౌడ్ , ధనుంజయ గౌడ్ , గుండం శ్రీనివాస్ , ప్రమోద్ , ప్రనీత్ ,రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అయోధ్యపై బీజేపీ రాజకీయం

## రామాలయంపై పార్లమెంట్‌లో తీర్మానం తప్పు
## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు



హైదరాబాద్, ఫిబ్రవరి 11: అయోధ్య రామాలయాన్ని బీజేపీ రాజకీయం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు మండిపడ్డారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రం ప్రజా సమస్యలను పకనపెట్టి అయోధ్య గురించి పార్లమెంట్‌లో చర్చ పెట్టి తీర్మానం చేయడాన్ని తప్పుబట్టారు. అయితే సభాపతి అధికారాన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టంచేశారు. ఎన్నికలొస్తున్నాయి కాబట్టే బీజేపీ రామాలయాన్ని, రాముడిని రాజకీయం చేస్తున్నదని మండిపడ్డారు. అయోధ్య గుడికి వెళ్లనివారు దేశ వ్యతిరేకులు కాదని పేర్కొన్నారు. అయోధ్య గుడి గురించి మాట్లాడుతున్న మోదీ.. తెలంగాణలోని అతిపెద్ద దేవాలయం యాదగిరిగుట్ట గురించి ఒకసారి కూడా ప్రస్తావించకపోవడం బాధాకరమని చెప్పారు. ఎంపీ వెంకటేశ్ నేత బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంపై స్పందిస్తూ.. తమ అవసరాలకు అనుగుణంగా నేతలు పార్టీలు మారుతూ ఉంటారని ఎద్దేవా చేశారు. వెంకటేశ్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత బీఆర్ఎస్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని ఆరోపించడం బాధించిందని చెప్పారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజాతీర్పులను బట్టి మారుతూ ఉంటుందనే విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజార్టీ స్థానాలు గెలుస్తుందని, మిగతా చోట్ల గట్టి పోటీ ఇస్తుందన్న ధీమా వ్యక్తంచేశారు.

# కరెంటు బిల్లు కట్టొద్దు

**గంగపుత్ర మహాసభలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల, ఫిబ్రవరి 11: 'కాంగ్రెస్ సర్కా రు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఫ్రీ ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ స్కీం అమలు చేస్తాం. వచ్చే నెల నుంచి ఎవరూ కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం లేదు' అని పట్టభద్రుల ఎమ్మె ల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఫిషర్ సెల్ అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్ అధ్యక్షతన ఆదివారం జిల్లా గంగపుత్ర మహాసభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. గంగపుత్రుల హక్కులు కాపాడుతామని, రోళ్లవాగు తెగిపోవడంతో నష్టపోయిన మత్స్యకారులకు పరిహారం అందిస్తానని చెప్పారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కుల సంఘం భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చితే గంగపుత్రుల హకులకు భంగం కలుగుతుందనే అపోహ ఉందని, కానీ ఎవరికీ ఇబ్బందులు రాకుండా తాను బాధ్యత తీసుకుంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి బస్సు ల్లో ఫ్రీ జర్నీ స్కీం అమలు చేస్తున్నదని, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు అందిస్తామని, వచ్చే నెల నుంచి 200 యూనిట్ల వరకు ఎవరూ కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారికి 50 ఏండ్లకే పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్ సెల్ అధ్యక్షుడు మిట్ట సాయికుమార్, గిరినాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# టోర్నీలో టాప్ స్కోరర్.. ఫైనల్‌లో అట్టర్ ప్లాఫ్..

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

మనకిది కొత్తకాదుగా..! %×జజ ఖఅనవతీ 19 ఔశీతీశ్రీస జబజూ% 2024: ఫైనల్‌లో భారత కెప్టెన్ విఫలమవడం టీమిండియా ఫ్యాన్స్‌కు ఇదేం కొత్త కాదు. 2000లో భారత్ తొలి ట్రోఫీ నెగ్గినప్పట్నుంచి ఇప్పటి 9వ ఫైనల్ దాకా ఒక్క ఉన్ముక్త్ చంద్ మినహా మిగిలిన కెప్టెన్లందరూ విఫలమయ్యారు. తాజాగా ఆ జాబితాలో ఉదయ్ సహరన్ చేరాడు.

ఐసీసీ టోర్నీలలో అత్యద్భుత ప్రదర్శనలతో నాకౌట్ దశకు చేరడం.. కానీ తీరా కీలక మ్యాచ్‌లలో చేతులెత్తేయడం భారత క్రికెట్ జట్టుకు కొత్తేం కాదు. గత పదేండ్లుగా అంతర్జాతీయ క్రికెట్‌లో మెన్ ఇన్ బ్లూ తడబాటు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. కొద్దిరోజుల క్రితమే భారత్ వేదికగా ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో ఫైనలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. తాజాగా దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న అండర్ %--% 19 మెన్స్ వరల్డ్ కప్‌లోనూ భారత్‌దీ ఇదే పరిస్థితి. ఈ మ్యాచ్‌లో భారత్‌ను ఆసీస్ చిత్తు చేసి నాలుగో ట్రోఫీ సొంతం చేసుకుంది. అయితే ఎప్పటిలాగే ఫైనల్ దాకా సూపర్ డూపర్ ఆటతో రెచ్చిపోయి.. తీరా తుదిపోరులో చేతులెత్తేసే భారత సారథుల జాబితాలో ఉదయ్ సహరన్ చేరాడు.



## టాప్ స్కోరర్..

ఈ టోర్నీలో ఉదయ్ సహరన్ టాప్ స్కోరర్. ఫైనల్‌కు ముందు ఆడిన మ్యాచ్‌లలో ఉదయ్ అంచనాలకు మించి రాణించాడు. లీగ్ దశలో బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్‌లో 64 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన అతడు.. ఆ తర్వాత 75 (ఐర్లాండ్‌పై), 35 (యూఎస్ఎపై), 34 (న్యూజిలాండ్‌పై) పరుగులు చేశాడు. సూపర్ సిక్స్ దశలో నేపాల్‌తో మ్యాచ్‌లో సెంచరీ (100) కొట్టాడు. సెమీస్‌లో భారత టాపార్డర్ విఫలమైన చోట.. సఫారీ బౌలర్లను ఎదుర్కొని 81 పరుగులు చేసి భారత్‌ను ఫైనల్ చేర్చడంలో అతడిదే కీ రోల్. టోర్నీ ఆసాంతం రాణించిన అతడే టాప్ స్కోరర్. ఆరు ఇన్నింగ్స్‌లలో 389 పరుగులు చేసిన సహరన్.. ఫైనల్‌లో ఆసీస్‌తో 8 పరుగులకే ఔటయ్యాడు.

## మనకేం కొత్తకాదు..

ఫైనల్‌లో భారత కెప్టెన్ విఫలమవడం భారత అభిమానులకు ఇదేం కొత్త కాదు. 2000లో భారత్ తొలి ట్రోఫీ నెగ్గినప్పట్నుంచి ఇప్పటి 9వ ఫైనల్ దాకా ఒక్క ఉన్ముక్త్ చంద్ (2012లో) మినహా మిగిలిన కెప్టెన్లందరూ విఫలమయ్యారు. మహ్మద్ కైఫ్ నుంచి మొదలుకుని విరాట్ కోహ్లీ, ఇషాన్ కిషన్, పృథ్వీ షా, ప్రియమ్ గార్గ్, యశ్ ధుల్.. అందరూ ఫైనల్‌లో విఫలమైనవాళ్లే.

## అండర్ %--% 19 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత సారథుల స్కోర్లు ఇవి..

1. మహ్మద్ కైఫ్ : 18 (2000) భారత్ విజయం
2. రవికాంత్ శుక్లా : 1 (2006) ఓటమి
3. విరాట్ కోహ్లీ : 19 (2008) విజయం
4. ఉన్ముక్త్ చంద్ : 111 (2012) విజయం
5. ఇషాన్ కిషన్ : 4 (2016) ఓటమి
6. పృథ్వీ షా : 29 (2018) విజయం
7. ప్రియమ్ గార్గ్ : 7 (2020) ఓటమి
8. యశ్ ధుల్ : 17 (2022) విజయం
9. ఉదయ్ సహరన్ : 8 (2024) ఓటమి

# వీఆర్ఓలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి




హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

గ్రామ రెవెన్యూ అధికారులను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జాక్ చైర్మన్ గోల్కొండ సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికారులను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జాక్ చైర్మన్ గోల్కొండ సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ 5845 మంది వీఆర్‌వోల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని.మరణించిన 178మంది వీఆర్‌వోల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని కోరగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అడిషనల్ సెక్రటరీ జనరల్ పల్లెపాటి నరేశ్, సంఘం వైస్ చైర్మన్‌లు కాందారి భిక్షపతి, రామేశ్వర్‌రావు, సర్వేశ్, చింత మురళి, మహిళా నాయకురాలు ప్రతిభ, జేఏసీ నాయకులు పరమేశ్, వెంకన్న, మోహన్, వెంకటేశ్వర్లు, వినయ్, శ్రీహరి నాయక్‌తో పాటు వివిధ జిల్లాల వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు తీపికబురు..!



## బలహీనపడుతున్న ఎల్ నినో..!

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

మాన్‌సూన్‌లో దండిగా వానలు..! %జుశ్రీ చీఅఅశీ% ఎ భూమి 2023లో రికార్డు స్థాయిలో వేడెక్కింది. ఎన్నడూ లేనివిధంగా భూతాపం పెరిగింది. గత లక్ష సంవత్సరాల్లోనే 2023లో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచింది. ఎల్ నినో, వాతావరణ మార్పుల కారణంగా తుఫానులు, కరువు కాటకాలు, కార్చిచ్చు తదితర కారణాలతో భారీగా భూమి వేడెక్కింది.

భూమి 2023లో రికార్డు స్థాయిలో వేడెక్కింది. ఎన్నడూ లేనివిధంగా భూతాపం పెరిగింది. గత లక్ష సంవత్సరాల్లోనే 2023లో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచింది. ఎల్ నినో, వాతావరణ మార్పులకారణంగా తుఫానులు, కరువు కాటకాలు, కార్చిచ్చు తదితర కారణాలతో భారీగా భూమి వేడెక్కింది. అయితే, ప్రస్తుతం ఏర్పడిన ఎల్ నినో పరిస్థితులు ఈ ఏడాది జూన్ నాటికి బలహీనపడే అవకాశం ఉందనివాతావరణ నిపుణులు అంచనా వేశారు. దీంతో రాబోయే రుతుపవనాల సీజన్‌లో సమృద్ధిగా వర్షాలుకురుస్తాయని ఆదివారం తెలిపింది. పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడంతో ఎల్ నినో బలహీనపడడం ప్రారంభమైందని గతవారం రెండు వాతావరణ సంస్థలు పేర్కొన్నాయి.

ఆగస్టు నాటికి లా నినా పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నది. భారత వాతావరణ శాస్త్రవేత్తలు సైతం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తూ వస్తున్నారు. జూన్-ఆగస్టు నుంచి లా నినా పరిస్థితులు ఏర్పడడం వల్ల గతేడాది కంటే ఈ ఏడాది రుతుపవనాలు బాగా కురుస్తాయని అంచనా వేస్తున్నారు. జూన్-జూలై నాటికి లా నినా పరిస్థితులు అభివృద్ధి చెందే అవకాశం మెండుగా ఉన్నాయని ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి మాధవన్ రాజీవన్ తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో, ఈఎన్ఎస్ఓ (ఎల్‌నినో సదరన్ ఆసిలేషన్) తటస్థంగా మారినప్పటికీ.. గతేడాది కంటే ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో పరిస్థితి మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.

భారతదేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 70శాతం నైరుతి రుతుపవనాలదే. వ్యవసాయ రంగానికి రుతుపవనాలే కీలకం. దేశ స్థూల జాతీయోత్పత్తి (%+ఌూ%)లో వ్యవసాయ రంగం వాటా 14శాతం ఉన్నది. 1.4 బిలియన్ల జనాభా ఉన్న దేశంలో సగం కంటే ఎక్కువ జనాభాకు వ్యవసాయమే జీవనోపాధిని అందిస్తున్నది. ఏప్రిల్-జూన్ నాటికి ఎల్ నినో.. ఈఎన్ఎస్ఓ-తటస్థంగా మారే అవకాశం 79శాతం ఉందని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (%చీూూూ%) ఇటీవల తెలిపింది.జూన్-ఆగస్టు నాటికి లా నినా అభివృద్ధి చెందడానికి 55శాతం అవకాశం ఉందని చెప్పింది. యూరోపియన్ యూనియన్ కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ సైతం ఎల్ నినో బలహీనపడుతున్నట్లుగా పేర్కొంది. భారత వాతావరణ విభాగం (%×వీణ%) సీనియర్ శాస్త్రవేత్త డీ శివానంద్ పాయ్ మాట్లాడుతూ తాము ఇప్పుడేమీ చెప్పలేమన్నారు. కొన్ని పరిస్థితులు లా నినాను సూచిస్తున్నాయని వివరించారు.

# సైలెంట్‌గా సినిమా చేసేస్తున్న అనుష్క



హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

టాలీవుడ్ అగ్ర కథానాయిక, మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలకు కేరాఫ్ స్వీటీ అనుష్క ఈ మధ్య సినిమాల్లో నెమ్మదించింది. కథల ఎంపికలో ఎప్పుడు ఆచితూచి అడుగులేస్తుంది. ఏ పాత్ర పడితే అది చేయకుండా వచ్చిన అవకాశాల్లో తనకు ఏది నప్పుతుందో చూసుకుని మాత్రమే సినిమాలు అంగీకరిస్తుంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత తన తాజా చిత్రంపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే ఆమె తెలుగులో ఇప్పటికే ఓ చిత్రాన్ని సైలెంట్‌గా పట్టాలెక్కించినట్లు తెలిసింది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్నట్లు, యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రిష్ శైలికి తగ్గట్టు ఓ బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఛాలెంజింగ్ పాత్రను అనుష్క పోషిస్తుందని ప్రచారం జరుగుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాని త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో 'కథనార్' అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. క్రిష్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో 'హరిహర వీర మల్లు' చిత్రంతో బిజీ గా ఉన్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఆ చిత్రం డిలే అవుతోంది. ఈ గాప్ లో క్రిష్ ఓ చిత్రం చేయాలనే భావనతో అనుష్కతో సినిమా చేస్తున్నట్లు తెలిసింది

# తొలిసారిగా 13 ప్రాంతీయ భాషల్లో కానిస్టేబుళ్ల పరీక్ష నిర్వహణ

## ఫలించిన కేసీఆర్, కేటీఆర్ పోరాటం

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

దేశ చరిత్రలోనే తొలిసారిగా సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్)లోని కానిస్టేబుళ్ల నియామకం కోసం కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో (%Regional languages%) నిర్వహించనున్నారు.

దేశ చరిత్రలోనే తొలిసారిగా సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్)లోని కానిస్టేబుళ్ల నియామకం కోసం కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో (%=వస్త్రఅశీఖుశ్రీ శ్రీఖఅస్త్రబుుస్త్రవం%) నిర్వహించనున్నారు. ఇన్నాళ్లూ హిందీ, ఇంగ్లిషులలో మాత్రమే నిర్వహిస్తుండటంతో ఆయా రాష్ట్రాల అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ పోలీసు ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరిగేది.

ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి కేంద్రానికి వినతులు వెల్లువెత్తుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ(%ూవీ చీఖతీవఅతీఖ వీశీఔఱ%), కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రాంతీయ భాషల్లోనూ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆయా రాష్ట్రాలకు సమాచారం ఇచ్చింది. దేశంలో 128 నగరాల్లో ఈనెల 20 నుంచి మార్చి 7 వరకు నిర్వహించే పరీక్షకు సుమారు 48 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

జాతీయ స్థాయి పరీక్షలను హిందీ, ఇంగ్లిష్‌తో పాటు ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్( %ఖజ=%) , మంత్రి కేటీఆర్(%ఖు=% ) అనేకసార్లు కేంద్రంపై ఒత్తిళ్లులు తీసుకువచ్చారు. కేంద్ర మంత్రులకు వినతులు సమర్పించారు. ఎట్టకేలాగు స్పందించిన కేంద్రం ప్రాంతీయ భాషల్లో పరీక్షలు నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది.కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో హిందీ, ఇంగ్లిషుతో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు, ఒడియా, ఉర్దూ, పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో కానిస్టేబుల్ పరీక్ష ప్రశ్నపత్రాలు సిద్ధమయ్యాయి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నిర్వహిస్తున్న ముఖ్యమైన పరీక్షల్లో కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పరీక్ష ఒకటి. దీనికి దేశ వ్యాప్తంగా లక్షలాది మంది యువత హాజరవుతుంటారు. ఈసారి నుంచి అన్ని 13 ప్రాంతీయ భాషల్లో పరీక్ష నిర్వహిస్తుండటంతో.. వచ్చే నోటిఫికేషన్‌కు మరింతమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు



# రాష్ట్ర బడ్జెట్‌తో ప్రజలకు న్యాయం జరిగింది... కాంగ్రెస్ నేత రఘు.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నేత ప్రతాపనేని రఘు హర్షం వ్యక్తం చేశారు . ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారంటీలు అమలు కు 53196 కోట్లు కేటాయించడం పేద మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషం నింపుతుందన్నారు. అలాగే సాగునీటి రంగానికి 28,024 కోట్లు దళితుల సంక్షేమానికి21 వేల 874 కోట్లు కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులే కొలమానం అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు ఎనలేని కృషి చేస్తున్నారని అని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కమ్మర్తపు మురళి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ :/**

తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులుగా ఆదివారం హైదరాబాదులోని నారాయణగూడ పద్మశాలి భవన్ లో ఖమ్మం జిల్లాకు చెందిన ఖమ్మం నగర కార్పొరేటర్ కమ్మర్తపు మురళి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళి పద్మశాలి సంఘం అభివృద్ధికి విశేష కృషి చేశారని. రాబోయే రోజుల్లో మరిన్ని మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

## ఇది ప్రజల సంక్షేమ బడ్జెట్.... జగన్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 11/ అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల సంక్షేమ బడ్జెట్ అని రఘునాధపాలెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల యొక్క ఆశలు ఆశయాలు ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఉందని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు.

## పెద్దపల్లి ఎస్సైగా లక్ష్మణ్ రావ్



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 12 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా లక్ష్మణరావు నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ అరకుటి మహేందర్ ను రామగుండం కమిషనరేట్ కు అటాచ్ చేశారు.

## ఎల్లారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఎన్నిక



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 11: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఇంచార్జీ జీడికంటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆలేటి సాంబారావ్ అధ్యక్షతన ఎస్సీ సెల్ నూతన కమి టీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంపల పరుశరాములు ఉపాధ్యక్షులుగా నీరటి బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి ఎల్లేష్, సలహా సంఘం సభ్యులు గంపల రాజయ్య చింతల ఆంజనేయులు కొత్తపల్లి చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఎంపీటీసీ తూడి విజయ సుదర్శనం, తూడి అంజయ్య, కొన్నే యాదగిరి, గంపల అబ్బయ్య, కృష్ణ గడ్డం రామచంద్రం గంపల ఎల్లయ్య కోత రాజయ్య. రామయ్య, పాల్గొన్నారు.

# బెంగళూరు అమ్మాయి-తెలంగాణ అబ్బాయికి ప్రేమవివాహం





**న్యాయవాది కొట్టే నటీశ్వర్**



మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్): జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల ఆర్య సమాజ్ లో ఆదివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరుకు చెందిన కళ అనే అమ్మాయి తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు ప్రాంతానికి చెందిన తోకల రాకేష్ అనే అబ్బాయికి కులాంతర ప్రేమ వివాహం జరిగింది.ఆ క్రమంలో చూస్తే..బెంగళూరులో ఆ ఇద్దరికీ గత మూడు సంవత్సరాలుగా పరిచయం ఏర్పడి అది కాస్తా ప్రేమగా మారింది.కాగా అమ్మాయి తల్లి తండ్రులు చనిపోయారు.ప్రస్తుతం బెంగళూరులో ఆమె చదువుకుంటుంది.అలాగే అబ్బాయి చెన్నూర్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.ఆ నేపథ్యంలోనే అబ్బాయి అమ్మాయి కులాలు వేరు కావడంతో ఇరువురి బంధువులను ఒప్పించారు.దాంతో ఆనాటి వివాహ వేడుకల్లో ఆ ఇద్దరు అక్కడి పెద్దలనుంచి మంచిగా ఆశీర్వాదాలు పొందారు.అయితే సంబంధిత ఆర్య సమాజంలో డాక్టర్ అయోధ్య రామయ్య-నరసయ్య చేతులమీదుగా ఆరోజు వాళ్లయొక్క ప్రేమ వివాహం జరిపించారు.ముఖ్యంగా మంచిర్యాల న్యాయవాది కొట్టే నటీశ్వర్ ఆధ్వర్యంలో ఆ వివాహం జరిపించారు.ఆ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ..పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకోవడమే కాదు జీవితంలో కలిసి మెలిసి జీవిస్తూ వాళ్ల యొక్క జీవన ప్రయాణంలో ఆదర్శంగా ఉండాలని ఆయన కోరారు.ఆ వివాహ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్,నాగరాజ్, సంతోష్,రమేష్,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కళలకు పునరుజ్జీవం పోయాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 11:**

అంతరించి పోతున్న కళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరుజ్జీవం పోయాలని మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సామాజిక వేత్త గ్యార నర్సింగరావు అన్నారు. ఆదివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను తన స్వగ్రామం అప్పిరెడ్డిపల్లికి చేరుకొని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా యక్షగాన కళలో రాణిస్తున్న సమ్మయ్యను పద్మశ్రీకి ఎంపిక చేయడం అబినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి, రూ 25 వేల ఫించన్ మంజూరి చేయడం హర్షనీయమన్నారు. సమ్మయ్యను ప్రతి కళాకారుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు



# పెద్దోళ్ల బాటలోనే కుర్రాళ్లు..

**ఛేదనలో భారత్ తడబాటు..**

**ఆసీస్‌దే అండర్ -19 వరల్డ్ కప్**

**అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 11:**




గతేడాది జూన్‌లో ఆసీస్.. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రోహిత్ సేనను చిత్తు చేసింది. మళ్లీ నవంబర్‌లో భారత్‌లోనే జరిగిన వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో కూడా అదే సీన్ రిపీట్ అయింది. తాజాగాపెద్దలు (రోహిత్ సేన) చూపిన బాటలోనే యువ భారత్ పయనించింది. అండర్ -19 వరల్డ్ కప్ ఫైనల్‌లో ఆసీస్ చేతిలో చిత్తైంది. 2024: గతేడాది భారత్‌కు రెండు ఐసీసీ ట్రోఫీలను దూరం చేసిన (సీనియర్ స్థాయిలో) ఆస్ట్రేలియా తాజాగా జూనియర్ లెవల్‌లో కూడా దెబ్బకొట్టింది. 2023 జూన్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆసీస్.. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రోహిత్ సేనను చిత్తు చేసింది. మళ్లీ నవంబర్‌లో భారత్‌లోనే జరిగిన వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో కూడా అసలు ఓటమన్నదే లేకుండా ఫైనల్ చేరిన భారత జట్టును ఓడించి ప్రపంచకప్ ఎగురేసుకుపోయింది. తాజాగా పెద్దలు (రోహిత్ సేన) చూపిన బాటలోనే ఉదయ్ సహరన్ సారథ్యంలోని యువ భారత్ పయనించింది. ఫైనల్ దాకా ఓ రేంజ్ ఆట ఆడిన టీమిండియా.. తుదిపోరులో యావరేజ్ ఆట కూడా ఆడలేక చతికిలపడింది. ఫలితంగా దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన అండర్ %--% 19 మెన్స్ వరల్డ్ కప్‌లో కంగారూలు.. భారత్‌ను ఓడించి విశ్వవిజేతలుగా నిలిచారు.

ఈ టోర్నీలో ఓటమన్నదే లేకుండా ఫైనల్‌కు వచ్చిన మన కుర్రాళ్లు.. తుది పోరులో బౌలింగ్‌లో ఫర్వాలేదనిపించినా బ్యాటింగ్‌లో విఫలమై ఆరో టైటిల్‌ను అందుకునే అవకాశాన్ని చేజేతులా వదులుకున్నారు. ఫైనల్‌లో ఆసీస్ నిర్దేశించిన 254 పరుగుల ఛేదనలో యువ భారత్.. 43.5 ఓవర్లలో 174 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ఆసీస్.. 79 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టైటిల్ విజేతగా నిలిచింది. అండర్ %--% 19 స్థాయిలో ఆస్ట్రేలియాకు ఇది నాలుగో ట్రోఫీ కాగా.. 2012, 2018 ఫైనల్స్‌లో భారత్ చేతిలో ఎదురైన పరాభవానికి కంగారూలు బదులుతీర్చుకున్నారు. 2010 తర్వాత ఆసీస్‌కు ఇదే తొలి అండర్ %--% 19 వరల్డ్ కప్ ట్రోఫీ కావడం విశేషం.

### అలా వచ్చి ఇలా వెళ్లారు..

బెనోని వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ నిర్దేశించిన 254 పరుగుల ఛేదనలో భారత్ ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. మూడో ఓవర్లోనే ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (3) వికెట్ కోల్పోయిన భారత్‌ను ముషీర్ ఖాన్ (22), ఆదర్శ్ సింగ్ (47) నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 37 పరుగులు జోడించారు. ఈ మ్యాచ్‌లో భారత్‌కు ఇదే హయ్యస్ట్ పార్ట్‌నర్‌షిప్. ముషీర్‌ను బీర్డ్‌మన్ ఔట్ చేయడంతో భారత మిడిలార్డర్ పెవిలియన్‌కు క్యూ కట్టింది. సెమీస్‌లో అద్భుత పోరాటంతో ఆకట్టుకున్న కెప్టెన్ ఉదయ్ సహరన్ (8), సచిన్ దాస్ (9)లు ఫైనల్లో తేలిపోయారు. ప్రియాన్షు మోలియా (9) అదే బాట పట్టాడు. వికెట్ కీపర్ అవినాశ్ రావు డకౌట్ అయ్యాడు.

# కాబోయే వధువు వరులను ఆశీర్వాదించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన పాలవెల్లి. రమేష్ - పద్మ దంపతుల కుమార్తె శ్రీలక్ష్మి వెడ్స్ శ్రీకాంత్ ఎంగేజ్మెంట్ కార్యక్రమం అంజినాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం కు ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు హాజరై కాబోయే నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్,సర్పంచ్ కొమ్మినేని. విద్యాసాగర్, ఎంపీటీసీ కొమ్మినేని. ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ ముర్వా. మురళి, జోనల్ చైర్మన్ కేతినేని. చలపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# గజిబిజి గందరగోళంగా ఈగిల్

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)



రవితేజ కథానాయకుడిగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా 'ఈగల్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా కూడా పెద్ద బడ్జెట్ మూవీ అవుతుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఒక ముఖ్యపాత్రలో కనిపించగా, కావ్య థాపర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రచార చిత్రాలు ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఢిల్లీలోని ఒక జాతీయ వార్తాపత్రికలో పనిచేసే జర్నలిస్ట్ నళిని రావు (అనుపమ పరమేశ్వరన్) అనుకోకుండా ఒక చేనేత వస్త్రాన్ని చూస్తుంది, ఆసక్తిగా అది ఎక్కడనుండి వచ్చింది, అది తయారు చేసే వ్యక్తి గురించి ఆరా తీసి ఒక చిన్న వార్తగా పత్రికలో రాస్తుంది. ఆ వార్త చూసిన ఇంటిలిజెన్స్, రా డిపార్టుమెంట్స్ రంగంలోకి దిగి ఆ పేపర్ ఒకరోజు ప్రింట్ అవకుండా అడ్డుకొని, ఆ వార్త ఎలా వచ్చింది, ఎవరు రాసారు అని ఆరా తీస్తారు. పత్రిక యాజమాన్యం ఆ వార్త రాసిన నళినిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. అప్పుడు నళినికి ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగి మదనపల్లి వచ్చి అక్కడ తన పరిశోధన ప్రారంభిస్తుంది. అక్కడ వున్న పోలీసు అధికారి చెంగల్ రెడ్డి (మిర్చి కిరణ్), ఎంఎల్‌ఏ (అజయ్ ఘోష్) అతని పిఏ (శ్రీనివాస్ రెడ్డి) వీళ్లందరినీ అడిగితే అతని పేరు సహదేవ్ వర్మ (రవి తేజ) అని తెలుస్తుంది. అతను అక్కడ పత్తిని పండించి చేనేత కార్మికులకు అండగా వున్నాడు అని తెలుస్తోంది. అతని గురించి చాలా లోతుగా పరిశోధన మొదలుపెట్టిన నళినికి సహదేవ్ వర్మ గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. భారతదేశంతో పాటు విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ సహదేవ్ వర్మ గురించి వెదుకుతున్నారని, ఎక్కడో యూరప్‌లో మారణాయుధాలు ఈగల్ పేరుపై దొంగతనంగా సప్లై చేసే అతను.. ఇక్కడ సహదేవ్ వర్మగా ఎందుకున్నాడు? అతని భార్య రచన (కావ్య థాపర్)కి ఏమైంది? అన్నదే కథ. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తీసిన ఈ 'ఈగల్' కూడా కెజిఎఫ్ కోవలోకి వస్తుంది. సినిమా అనుపమ పరమేశ్వరన్ కథ చెప్పడంతో మొదలవుతుంది. అక్కడనుండి ఆమె పరిశోధనకు మదనపల్లె వస్తుంది, ఇక అక్కడనుండి రవితేజ పాత్ర కోసం బిల్డప్ మొదలవుతుంది. కథ ఏమీ లేకుండా వూరికే అందరూ రవితేజ పాత్ర కోసం బిల్డప్ ఇచ్చుకుంటూ వెళతారు. సినిమా మొదలైన 45 నిముషాల వరకు రవి తేజ పాత్ర అసలు తెరమీదకి రాదు. టూకీగా చెప్పాలంటే మారణాయుధాలని దొంగ రవాణా చేసి యూరప్ దేశాల్లో ఈగల్ గా పేరొందిన తుపాకీ అద్భుతంగా పేల్చగల వ్యక్తి.. అదే మారణాయుధాలని ఎక్కడ దొంగ రవాణా అవుతున్నా పట్టుకొని తనదగ్గర ఉంచుకుంటాడు, ఎందుకు? దాని వెనకాల వుండే నేపథ్యం ఏమిటి అనేది కథ. వినటానికి చాలా బాగుంది, ఇది బాగా చెప్పొచ్చు కూడా. కానీ దర్శకుడు ఈ కథనే చిలవలు పలవలుగా చేసి, అటు ఇటు తిప్పి, ఎంతసేపూ ఒక్కో సన్నివేశం మీదే దృష్టి పెట్టాడు కానీ, కథ, కథనం మీద సరిగ్గా దృష్టి పెట్టలేదు. రెండో సగంలో రవితేజ, కావ్య థాపర్ మధ్య నడిచే సన్నివేశాలు కథానాయకుడికి తుపాకీ పేల్చడంలో ఎంత ప్రవేశం వుందో చెప్పటం కోసం అన్నట్టుగా తుపాకీతో సమాధానాలు చెప్పించాడు. అలాగే సహదేవ్ వర్మ వుండే ఇంటి దగ్గర ఏమి జరిగింది అనేది చిన్న పిల్లాడితో ఫ్లాష్ బ్యాక్ చెప్పించాడు, అతను గ్రనేడ్స్, గన్స్, పోలీసులు, మిలిటరీ వీటన్నిటి గురించి చెప్పేస్తూ ఉంటాడు. ఇలాంటివి విచిత్రాలు చాలా వున్నాయి సినిమాలో. రా చీఫ్ మధుబాల, డిఫెన్స్ మినిస్టర్, మిగతా ఇంటిలిజెన్స్ సభ్యులు అందరూ ఢిల్లీలో ఒక గదిలో మదనపల్లిలో జరిగే విధ్వంసాన్ని సీసీ కెమెరాల్లో చూస్తూ ఉలిక్కిపడుతూ వుంటారు. అలాగే కొన్ని కొన్ని సన్నివేశాలు మరీ నవ్వు తెప్పిస్తాయి. అనుపమ మదనపల్లిలో ఉంటుంది, ఏదో తెలుసుకోవాలంటే అజయ్ (నవదీప్)ని అడగాలి అంటారు, వెంటనే పోలాండ్ రాజధాని వార్సాలో నవదీప్ తో మాట్లాడుతూ కనిపిస్తుంది. దర్శకుడు కథని వెనక్కి, ప్రస్తుతానికి.. మళ్ళీ వెనక్కి ఇలా సరిగ్గా చెప్పలేకపోయాడు అనిపిస్తుంది. కథను నేరుగా వెండితెర పైన అర్థం అయేటట్టు చూపిస్తే బాగుండేమో అనిపిస్తుంది.దర్శకుడు సరైన విధంగా చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యాడు అనిపిస్తుంది.

# శ్రద్ధాదాస్ అందాల ఆరబోత



హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

అటు హిందీలోనూ, ఇటు దక్షిణాదిలోనూ బిజీగా వున్న నటీమణుల్లో శ్రద్ధ దాస్ ఒకరు. 2008లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' అనే తెలుగుసినిమాతో వెండితెరపైకి ఆరంగేట్రం చేసిన శ్రద్ధ దాస్ ఇప్పటివరకు సుమారు 40 సినిమాలకిపైగా వివిధ భాషల్లో చేసింది. అందులో ఎక్కువగా దక్షిణాదికి చెందినవే. సినిమాలతో పాటుగా శ్రద్ధ కొన్ని వెబ్ సిరీస్ లలో కూడా నటించింది. మాస్ కమ్యూనికేషన్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రద్ధ దాస్ ఎప్పుడూ సామజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన అభిమానులకి అప్పుడప్పుడు స్పెషల్ ఫోటోషూట్ చేస్తూ కనువిందు చేస్తూ ఉంటుంది. ముంబైలో పుట్టి, అక్కడే పెరిగిన శ్రద్ధ దాస్ తల్లిదండ్రులు బెంగాల్ కి చెందిన వారు. అందుకే చిన్నప్పుడు ఎక్కువగా బెంగాల్ వెళుతూ ఉండేదానిని అని చెపుతూ ఉంటుంది శ్రద్ధ దాస్.

# దేవర చిత్రంలో శృతి మరాటే

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# సితార పేరుతో నకిలీ ఇన్‌స్టా

**పోలీసలకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం**



హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్‌తో అలరించింది.

# మెగాస్టార్‌కు గవర్నర్ అభినందనలు

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనంగా సన్మానించారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పద్మవిభూషణ్ వరించిన సందర్భంగా చిరంజీవికి రాజ్‌భవన్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. తన సతీమణి సురేఖతో కలిసి రాజ్‌భవన్ వచ్చిన చిరంజీవి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ దంపతులు చిరంజీవికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# భూతద్ధం భాస్కర్ నారాయణ పాత్రలో శివ

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)




టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 31వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు ఉండగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. కర్ణాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ హత్యలు ఎవరు చేశారు అని కనిపెట్టే డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్రలో శివ కందుకూరి నటిస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్‌గా రానున్న ట్రైలర్ ప్రస్తుతం యుట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

## మేకప్ తీసేసి రమ్మన్న మణిరత్నం సార్


**అలనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న ప్రీతిజింటా**



హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా, ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే' ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతోనే ప్రీతి జింటా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోను 'దిల్ సే' మూవీ సెట్‌లో మొదటి రోజు తీశారు. ఈ సినిమాలో అవకాశం రాగానే మణిరత్నం సర్, షారుఖ్ ఖాన్‌లతో పని చేయడానికి ఆత్రుతగా ఎదురు చూశా. మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్? నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజప్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అయోధ్య రాముడి సేవలో బిగ్ బి



హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అయోధ్యలోని రామ మందిరాన్ని మరోసారి సందర్శించారు. శుక్రవారం ముంబై నుంచి అయోధ్యకు వెళ్లిన బిగ్‌బీ.. బాలరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భారీ భద్రత మధ్య బిగ్‌బీ ఆలయం నుంచి బయటకు వస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, అమితాబ్ బచ్చన్ నెల రోజుల వ్యవధిలోనే అయోధ్య రామ మందిరాన్ని సందర్శించడం ఇది రెండో సారి. గత నెల 22వ తేదీన బాలరాముడి ప్రాణ ప్రతిష్టకు హాజరైన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ చేతులమీదుగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలకు బిగ్‌బీతోపాటు సినీ, రాజకీయ సహా పలు రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హాజరై శ్రీరాముడిని దర్శించుకున్నారు. అప్పుడు రాముడి దర్శనానికి సంబంధించిన ఫొటోలను కూడా బిగ్‌బీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'రామచంద్రకీ జై' అంటూ దివ్యమైన రూపంలో గర్భగుడిలో కొలువుదీరిన బాలరాముడిని దర్శించుకుంటున్న ఫొటో, ఆలయం చిత్రాలను అభిమానులతో పంచుకున్నారు.

## గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)



బాలీవుడ్ విలక్షణ నటుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్యం విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి1976లో మృగయా చిత్రంతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయన ఖాతాలో మరో రెండు జాతీయ అవార్డులు కూడా ఉన్నాయి. తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలో లీలాధర స్వామిగా నటించారు. తాజాగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

## వేర్వేరు ప్రమాదాలు.. ఇద్దరి మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్)

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. షాపూర్‌నగర్ నివాసి శివకుమార్ (33) అత్తాపూర్‌లోని ఓ బేకరీలో పని చేస్తున్నాడు. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. షాపూర్‌నగర్ నివాసి శివకుమార్ (33) అత్తాపూర్‌లోని ఓ బేకరీలో పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి కాలేజీ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో ఆగివున్న ఆటో ట్రాలీని వెనుక నుంచి ఢీ కొన్నాడు. హెల్మెట్ లేకపోవడంతో తలకు తీవ్రగాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మరో ఘటనలో..

బాచుపల్లి శ్రీసాయినగర్ నివాసి కామేశ్వర్ రావు(54) శనివారం రాత్రి సమీపంలో ఉన్న కిరాణా దుకాణానికి బైక్‌పై వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా బైక్ అదుపు తప్పి గోడను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు. దీంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ఢిల్లీకి దారి బంద్!

- డిమాండ్ల సాధన కోసం రేపు రైతన్నల 'ఢిల్లీ చలో' మార్చ్
- పాల్గొననున్న 200కుపైగా రైతు సంఘాలు
- ఢిల్లీ సరిహద్దుల్లో బారికేడ్లు ఏర్పాటు
- హర్యానా ప్రభుత్వం కఠిన చర్యలు
- 144 సెక్షన్.. ఇంటర్నెట్‌పై నిషేధం విధింపు

అన్నదాతలు మరోసారి పోరుబాట పట్టారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు ఈ నెల 13న(మంగళవారం) 'ఢిల్లీ చలో' మార్చ్ నిర్వహించతలపెట్టాయి.



న్యూఢిల్లీ/చండీగఢ్, ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్)

అన్నదాతలు మరోసారి పోరుబాట పట్టారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు ఈ నెల 13న(మంగళవారం) 'ఢిల్లీ చలో' మార్చ్ నిర్వహించతలపెట్టాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా అధికారులు సరిహద్దుల్లో అధిక బలగాలను మోహరించారు. సింఘూ, ఘాజీపూర్, టిక్రి సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. రైతులతో కూడిన వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

రైతుల వాహనాలు పంక్చర్ అయ్యేలా పలు చోట్ల ఇనుప మేకులు కూడా ఏర్పాటు చేశారు. హర్యానా-ఢిల్లీ, యూపీ-ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతా ఏర్పాట్లను ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజయ్ అరోరా ఆదివారం పరిశీలించారు. రాజధానిలోకి ప్రవేశించే రోడ్లను బ్లాక్ చేసేందుకు పెద్ద కంటెయినర్లను తరలిస్తున్నారు. బస్సు, రైలు లేదా ఏ ఇతర మార్గంలోనూ రైతులు ఢిల్లీలోకి ప్రవేశించకుండా చూసేలా పలు బృందాలతో నిఘా పెట్టారు. ఈశాన్య ఢిల్లీలో 144 సెక్షన్ కూడా విధించి నిషేధ్నాలు అమలు చేస్తున్నారు. 'ఢిల్లీ చలో' ఆందోళనకు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ నుంచి పెద్దయెత్తున రైతులు వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు.

### హర్యానా-పంజాబ్ సరిహద్దు మూసివేత

మరోవైపు హర్యానాలోని ఖట్టర్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రైతులను నిలువరించేందుకు పోలీసు, సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించింది. పంజాబ్ నుంచి రాష్ట్రంలోకి రైతులు ప్రవేశించకుండా సరిహద్దుల్లో సిమెంట్ బారికేడ్లు, ఇనుప కంచెలను సిద్ధం చేసింది. కొన్ని చోట్ల రోడ్లపై కొంత మంది ఇనుప మేకులను డ్రిల్లింగ్ చేస్తుండటం కనిపించిందని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. వాహనాలను అంబాలా నుంచి ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా శంభు వద్ద హర్యానా-పంజాబ్ సరిహద్దును మూసివేశారు. ఆదివారం నుంచి మంగళవారం రాత్రి వరకు అంబాలా, కురుక్షేత్ర సహా ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్ సేవలపై ఆంక్షలు విధించారు. చాలా జిల్లాల్లో 144 సెక్షన్ విధించింది. ఢిల్లీకి సమీపంగా ఉండే సరిహద్దు సోనిపట్‌లో సీసాలు, ఇతర డబ్బాల్లో ఇంధనం నింపవద్దని ఆయిల్ బంకుల యాజమానులకు జిల్లా యంత్రాంగం సూచించింది. ట్రాకర్లకు ఇంధన ఫిల్లింగ్‌ను 10 లీటర్ల వరకే పరిమితం చేసింది.

నేడు రైతు నేతలతో కేంద్రం చర్చలు

రైతు సంఘాల చలో ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో కేంద్రం రైతు నేతలను చర్చలకు ఆహ్వానించింది. సంయుక్త కిసాన్ మోర్చా(నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపించేందుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా, నిత్యానంద్ రాయ్ సోమవారం చండీగఢ్ రానున్నారని రైతుల నేత శర్వాన్ సింగ్ పంధేర్ పేర్కొన్నారు. మరోవైపు రైతులతో చర్చించాలని పంజాబ్ సీఎం మాన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంజాబ్, ఇండియా మధ్య సరిహద్దు నిర్మించొద్దని కేంద్రాన్ని కోరారు.

### రైతుల డిమాండ్లు ఇవీ

పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత
స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు
రైతు రుణాల మాఫీ
రైతులు, వ్యవసాయ కార్మికులకు పింఛను
లఖింపూర్ బాధితులకు న్యాయం
రైతులపై కేసుల ఉపసంహరణ

# బీహార్ అసెంబ్లీలో నేడు బలపరీక్ష

**బీహార్ అసెంబ్లీలో నేడు బలపరీక్ష జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి సోమవారం బీహార్ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కోబోతున్నది. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఆర్జేడీ, జేడీయూ సహా వివిధ పార్టీలు వారిని గృహ నిర్బంధంలో ఉంచారని మీడియాలో వార్తలు వెలువడ్డాయి.**



పాట్నా, ఫిబ్రవరి 11:(అక్షరం న్యూస్) జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి సోమవారం బీహార్ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కోబోతున్నది. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఆర్జేడీ, జేడీయూ సహా వివిధ పార్టీలు వారిని గృహ నిర్బంధంలో ఉంచారని మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఆదివారం పాట్నాలో ఏర్పాటు చేసిన పార్టీ ఎమ్మెల్యే సమావేశానికి ముగ్గురు జేడీయూ సభ్యులు గైర్హాజరవ్వటం కలకలం రేపింది. అయినప్పటికీ..నేడు జరగబోయే బలపరీక్షలో గెలుస్తామని సీఎం నితీశ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మహాగట్‌బంధన్ (ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్)), ఎన్డీయే కూటమి మధ్య మాటల యుద్ధం మొదలైంది.

ఆర్జేడీ ఎమ్మెల్యేలందర్నీ తేజస్వీ యాదవ్ గృహ నిర్బంధంలో ఉంచారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఇది పూర్తిగా అవాస్తమని చెబుతూ ఆర్జేడీ..సోషల్‌మీడియాలో ఓ వీడియోను విడుదల చేసింది. గత కొన్ని రోజులుగా గయలోని మహాబోధి రిసార్ట్‌లో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు బయటకు వచ్చారు. ఆదివారం ప్రత్యేక బస్సులో పాట్నాకు చేరుకున్నారు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల బలం అవసరం. బీజేపీ-78, జేడీయూ-45, హెచ్ఏఎం(ఎస్)-4, ఐఎన్డీ-1లతో కూడిన ఎన్డీయే కూటమికి మొత్తం 128 మంది ఎమ్మెల్యేల బలమున్నట్టు సమాచారం. మహాగట్‌బంధన్ పేరుతో ఒక్కటైన ఆర్జేడీ-79, కాంగ్రెస్-19, సీపీఐ(ఎంఎల్)-12, సీపీఎం-2, సీపీఐ-2, ఇతరులు-1, ఏఐఎంఐఎం-1..కూటమికి 114 మంది ఎమ్మెల్యేల మద్దతుంది.

## బుక్ ఫెయిర్.. ఎంతో హుషార్

- ఆదివారం భారీగా తరలొచ్చిన సందర్శకులు
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన
- ఆలోచింపజేసిన బాలసాహిత్యం చర్చలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11 :(అక్షరం న్యూస్) చిరిగిన చొక్కా అయినా తొడుక్కో..కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాట. పుస్తకం ఎంత విలువైనదో ఈ వ్యాఖ్యం వెల్లడిస్తుంది. అందుకే పుస్తకాలను చదవడం అలవాటు చేసుకుంటే విజయ తీరాల వైపునకు బాటలు వేసుకున్నట్టేనని నిపుణులు చెబుతున్నారు. పుస్తకం ఆనందాన్నిస్తుంది. అలవాట్లను మారుస్తుంది. మంచి స్నేహితుడిలా జీవితానికి మార్గనిర్దేశం చేస్తుంది. తరాల మధ్య వారధి వేస్తుంది. వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుతుంది. ఎంతో కష్టపడి వివిధ రంగాల్లో పైకి వచ్చిన వారంతా పుస్తకానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చినవాళ్లేననే విషయం మరువకూడదు. అందుకే పుస్తక పఠనం అందరి దినచర్యల్లో భాగం కావాలని హైదరాబాద్ బుక్ ఫెయిర్ చాటుతున్నది. ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనకు ఆదివారం భారీగా పుస్తక ప్రేమికులు తరలివచ్చారు. పుస్తక విలువను చాటడంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నుంచి మొదలు కొని సీనియర్ సిటిజన్స్ వరకు ఫెయిర్‌కు వచ్చి..నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేశారు. సాహిత్యం, కథలు, క్రైమ్, పాలిటిక్స్, విదేశీ సంబంధాలు, వైల్డ్ లైఫ్, ఫొటోగ్రఫీ, ఎన్‌సైక్లోపీడియా, రొమాన్స్, ఫాంటసీ, రిలీజియన్ అండ్ సైన్స్, కుకింగ్, బయోగ్రఫిక్, చిల్డ్రన్, నాన్ ఫిక్షన్ తదితర వాటికి సంబంధించిన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉండటంతో నగరవాసులు కొనుగోలు చేశారు.

### బాలసాహిత్యంపై..

రవ్వా శ్రీహరి వేదికపై బాలసాహిత్యంపై చర్చోపచర్చలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మణికొండ వేద కుమార్ మాట్లాడుతూ.. పిల్లల్లో సృజనాత్మకత పెంపొందడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుందని వివరించారు. పిల్లలకు సంబంధించిన రచనలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్‌కు చెందిన యాపల్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఆంగ్లంలో రాసిన కథల పుస్తకం 'ద స్టోరీస్ ఆఫ్ యాపల్ గుడా చిల్డ్రన్' పుస్తకాన్నీ బాలసాహితీ వేత్తలు వీఆర్ శర్మ ఆవిష్కరించారు.

### రవ్వా శ్రీహరి వేదికపై..

ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, షాడో ప్లే కార్యక్రమాలు జరిగాయి. పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. విభిన్న రకాల డిజైన్లతో కూడిన దుస్తులు ధరించి వాక్‌తో అలరించారు. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అమృతా ప్రీతమ్ రచించిన 'పంజరం' పుస్తకావిష్కరణ జరిగింది. స్త్రీ హక్కులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ పుస్తకం ఉన్నదని వక్తలు తెలిపారు. అనంతరం రచయిత కృష్ణ రచించిన హార్మ్‌లెస్ క్రిమినల్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భాగ్యలక్ష్మి డ్యాన్స్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన సభికులను అలరించింది.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్:** నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి చెందిన జక్కి రామచంద్రం గౌడ్ అనారోగ్యంతో శనివారం స్వర్గస్తులయ్యారు.కీ.శే. రామచంద్రం పార్తీహ దేహం పై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారులు సాంబయ్య గౌడ్, రాములు గౌడ్, దేవేందర్ గౌడ్ మహేందర్ గౌడ్ లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గట్టు సమ్మయ్య గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, గాజర్ల రాజమౌళి గౌడ్, తిప్పని లింగమూర్తి గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్,, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.హన్మకొండ పోచమ్మ కుంట కు చెందిన కేయూ ఉద్యోగి, జర్నలిస్ట్ వి. జగన్ గౌడ్ మాతృమూర్తి ఎల్లమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది. కీశే. ఎల్లమ్మ పార్తీహ దేహం పై పూలమాల వేసి. నివాళు లర్పించారు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గౌడ్, మహేందర్ గౌడ్,శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు అమ్మాయి తెలంగాణ అబ్బాయిలకు ప్రేమవివాహం

- న్యాయవాది కొట్టే నటీశ్వర్



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్):** జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల ఆర్య సమాజ్ లో ఆదివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటక -బెంగుళూరుకు చెందిన కళ అమ్మాయి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాకేష్ అబ్బాయిలకు ప్రేమ వివాహం జరిగింది.ఆ క్రమంలో చూస్తే..బెంగళూరులో ఆ ఇద్దరికీ పరిచయం ఏర్పడి అది కాస్తా ప్రేమగా మారింది.దాంతో ఆనాటి వివాహ వేడుకల్లో ఆ ఇద్దరు అక్కడి పెద్దలనుంచి మంచిగా ఆశీర్వాదాలు పొందారు.అయితే సంబంధిత ఆర్య సమాజంలో డాక్టర్ అయోధ్య రామయ్య-నరసయ్య చేతులమీదుగా ఆరోజు వాళ్ల యొక్క ప్రేమ వివాహం జరిపించారు.ముఖ్యంగా మంచిర్యాల న్యాయవాది కొట్టే నటీశ్వర్ ఆధ్వర్యంలో ఆ వివాహం జరిపించారు.ఆ వివాహ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్,నాగరాజ్,సంతోష్,రమేష్,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో శాస్త్రోక్తంగా గోపద్మ వ్రతం

- గోపద్మ వ్రతంతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి
- భక్తులకు అన్న ప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్):** మాఘమాసంలో గోపద్మ వ్రతం చేయడంతో జన్మరిత్యా గ్రహదోష పరిహారం చెంది, పూజించిన వారికి అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయని జ్ఞాన సరస్వతి దేవాలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ అన్నారు. కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని జ్ఞాన సరస్వతి దేవాలయం బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆదివారం. దేవాలయంలో నవగ్రహ హెూమన్ని వేదపండితులు పవన్ కుమార్ వేదమంత్రో చరణలమధ్య నిర్వహించారు. దేవాలయ ప్రధానకార్యదర్శి ఎలిమేఈశ్వరయ్య మాట్లాడుతూ గోవులను పూజించిన,సేవించిన విశేష ఫలితం ఉంటుందని, గోపద్మ వ్రతం నిర్వహించిన వారికి ముక్కోటి దేవతల ఆశీర్వాదం, అనుగ్రహం,కృపాకటాక్షాలు అందుతాయని అన్నారు. నవగ్రహ హెూమాన్ని దొడ్ల ఇందుమతి,ఈశ్వర్ రెడ్డి దంపతులు,నిర్మలఆనంద్ రెడ్డి దంపతులు,ఏ.మాధవి వరలక్ష్మిలు ప్రత్యేకంగా నిర్వహించారు.సామూహిక గోపద్మావ్రతంలో 81మంది మహిళలు సామూహికంగా గోపూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అష్టోత్తర కుంకుమార్చన నిర్వహించి,భక్తులకు అమ్మవారికి నివేదించిన ప్రత్యేక నైవేద్యాలను తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.జ్ఞాన సరస్వతి దేవాలయ నిత్యఅన్నదాన సత్రంలో సామూహిక భోజనాలుభక్తులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ఆకారపువిశ్వనాథం, కార్యదర్శి ఎలిమేశ్వరయ్య శివశంకర్,ఇందుమతి,దొడ్ల నారాయణరెడ్డి,వరలక్ష్మి, పాండురంగయ్య,వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన భరణి బాబు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఫిబ్రవరి 11:** పార్లమెంటు గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తహసిల్దార్ ఎంపిడిఓ పోలీస్ అధికారుల బదిలీలను చేపట్టింది. అందులో భాగంగానే ఇక్కడ పని చేస్తున్న తహసిల్దార్ అనంత రామకృష్ణను హన్మకొండ జిల్లాకు బదిలీ అవడంతో ఆదివారం నాడు బదిలీపై వెళుతున్న తహసిల్దార్ అనంత రామకృష్ణ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు కు తాహసిల్దార్ గా బాధ్యతలను అప్పగించారు. అనంతరం బదిలీపై వెళ్ళుతున్న తహసిల్దార్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణం అని అన్నారు. నా వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా నిర్వహించడానికి సహకరించిన మండల ప్రజలకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. తదుపరి బదిలీపై వెళ్తున్న తాహసిల్దార్ అనంత రామకృష్ణ కు నూతనంగా తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన భరణి బాబు కు సీనియర్ పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందాలి...

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి...



**జవహర్ నగర్ అక్షరంన్యూస్ :** మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రధాన రహదారిలో నిఖిల్ టెక్స్ టైల్స్ షాపును ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, వ్యాపారంలో ముందుకు సాగుతూ, దినదిన అభివృద్ధి చెందుతూ, వ్యాపారంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని, కస్టమర్లకు నాణ్యమైన వస్త్రాలను అందజేస్తూ, ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా వ్యాపారంలో ముందుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ్‌కి బచావో మోడీకి హటావో..

- అంటూ జరిగే ఫిబ్రవరి 16 సమ్మె కి సిద్ధం కావాలి.
- ఎ.జె.రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్ :** కనీస వేతనం,కార్మిక చట్టాల,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ,సామాజిక భద్రతా చట్టం అమలు కోసం ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె పాల్గొనడం ద్వారా దేశాన్ని రక్షించుకుందాం - మోడీ ని గద్దె దింపుదాం అంటూ ప్రతిన బునాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణం లో సిఐటియు నాయకత్వం సిఎంఆర్,జివి మాల్, హెూండా షో రూమ్,సూపర్ మార్కెట్ గోడౌన్ లలో కార్మికులను కలిసి సమ్మె కరపత్రాలు పంచి,ప్రధానమంత్రి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఎ.జె.రమేష్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలం లో కార్మిక వర్గ హక్కులను కాలరాసే విధంగా బహిరంగంగానే కార్మిక చట్టాలను మార్చేసి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చిన ఘనత నరేంద్ర మోడీ కె దక్కుతుందని అన్నారు. కాకులకు కొట్టి గద్దలకు వేయడమంటే కార్మికులు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని ఉద్యమాలు, పోరాటాలు చేస్తుంటే,ఒక రోజు కి 175 /- చాలని మోడీ చెబుతూనే, మరో పక్క గత సంవత్సరం లో అదానీ,అంబానీ లకి కేంద్ర ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను మాఫీ చేయడమే కాక,కార్పొరేట్ పన్నులను పెద్ద ఎత్తున తగ్గించిందన్నారు. ఎటువంటి సామాజిక భద్రత లేకుండా కార్మికులు పని చేస్తున్నారని, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ని తెచ్చిన మోడీ ప్రభుత్వం యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, యాజమాన్యం వారికి వారే సెల్ఫ్ సర్టిఫికెట్స్ ఇచ్చే కొత్త పద్ధతిని పట్టుకు వచ్చారని అన్నారు.మహిళా కార్మికులకు టాయిలెట్స్ సౌకర్యం,మెటర్నిటీ సెలవు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మొత్తం కార్మికులకు అత్యధిక పని ప్రాంతాలలో రెస్ట్ రూమ్స్ లేవని,సైకిల్ స్టాండ్స్ కూడా లేవని అన్నారు. ఆదివారాలు,పండుగ సెలవులు కూడా రాను రాను తీస్తున్నారని అన్నారు. అత్యంత దుర్భర పరిస్థితులలో పని ప్రాంతాలలో కార్మికులు పని చేస్తున్నారని, ఇది వారి రోజు వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్నదని అన్నారు.కార్మిక సమస్యలపై ఈ కాలంలో దేశమంతా పోరాటాలు,ఉద్యమాలు అట్టుడుకుతుంటే రోమ్ నగరం తగలబడుతుంటే,ఫిడేలు తీసుకుని వాయించుకున్నట్లు గా మోడీ వైఖరి ఉన్నదని విమర్శించారు.గత పది సంవత్సరాల కాలం లో మోడీ విధానాలు వల్ల వచ్చిన అసంతృప్తి ని పోరాటాల వైపుకు రానివ్వకుండా మతం,కులం,ప్రాంతం పేరున అనేక సమస్యలను ముందుకు తెచ్చి,భావోద్వేగ అంశాలపైన దేశమంతా చర్చ జరిగితే చేశారని,నిజమైన కార్మిక,రైతాంగ,ప్రజల సమస్యలపై ఏ రకమైన చర్చ లేకుండా చేశారన్నారు. ఫిబ్రవరి దేశ వ్యాప్త సమ్మె సైరన్ తో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఇంటికి పంపించె పనికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి.వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కీ బాలరాజు,ఆయా రంగాల నాయకులు లక్ష్మన్, ప్రవీణ్, వెంకట్, శేఖర్,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

-ఢడీఎస్పీ అబ్దుల్ రహమాన్...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /రామవరం /ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్ :** క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఆదివారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రామవరంలోని సాధన క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఏ పోటీల్లో అయినా గెలుపు, ఓటములు సహజమని అన్నారు. గెలిచినవారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా ఓటమి చెందిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలని అన్నారు. క్రికెట్ పోటీలను నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ కాదని తెలిపారు.క్రీడాకారులందరినీ సమన్వయం చేసుకుంటూ పోటీలను విజయవంతంగా నిర్వహించడం కత్తి మీద సాములాంటిదని అన్నారు. ఈ విషయంలో క్రికెట్ పోటీల నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మొదటి సీజన్ విజయవంతం అయిన మాదిరిగానే ఈ రెండవ సీజన్ కూడా విజయవంతం కావాలని, అందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం క్రీడాకారులు, నిర్వాహకుల కోరిక మేరకు డీఎస్పీ రెహమాన్ కొద్దిసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. మొదటి మ్యాచ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ జట్టుకి లక్ష్మీ స్పోర్ట్స్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సిఐ రమేష్ కుమార్, బీఎస్పి పార్లమెంటరీ పార్టీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్, సాధన గ్రౌండ్ నిర్వాహకులు మోరే భాస్కర్, మోరే రమేష్, పోటీల నిర్వాహకులు సాయి, శరత్, నున్న శివ, లింగేష్, బంటు నరేందర్, యెర్రా నాగేందర్, ధనుంజయ్, యెర్రా శ్రీనివాస్, విశ్వనాథ్, సిద్దు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- సినీ నటుడు సుమన్ తల్వార్

**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 50 ఏళ్లుగా తాటి చెట్లు ఎక్కి జీవిస్తున్న గీత కార్మికులకు అబ్కారి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం, ద్వారక పేట గౌడ సంఘాల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో కంఠ మహేశ్వరుని ఉత్సవాలను సుమన్ తల్వార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గౌడ వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ఇతర కులస్థులు తాటి చెట్లు ఎ.క్కుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా గీత కార్మికులకు గుర్తింపు కార్డులు లేక పోవడంతో ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేషియా, సంక్షేమ పథకాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా లభించాల్సిన విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలంటే రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం లోని అన్ని గౌడ సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే రేణుక, ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు మన సంస్కృతి కి అద్దం పడతాయాని సుమన్ తల్వార్ తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమన్ తల్వార్ ను పూల బొకే, షాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్, రాష్ట్రప్రచారం కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, కల్లెపు వెంకట్ గౌడ్, కొండలే రాము గౌడ్, గంధసిరి సాంబ్రాజ్యం గౌడ్, వెంకట్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపులో విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

- ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్
- ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.75% 21,389 కోట్లు నిధులే కేటాయించడం విద్యారంగంపైన చిన్నచూపని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపులో అతి తక్కువ బడ్జెట్ కేటాయించిన కారణంగా విద్యారంగం నిర్వీర్యమైందని 2014లో విద్యారంగానికి 11శాతం నిధులు కేటాయించిన టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కేవలం 6.5 శాతానికి తగ్గించిందని అన్నారు ఈ విధంగా విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడంవల్ల విద్యారంగం అభివృద్ధి చెందకుండా పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థితి ఏర్పడిందని అనేకసార్లు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా విద్యారంగానికి ప్రాధాన్యత దక్కుతుందని విద్యా రంగానికి సరిపడా బడ్జెట్ ప్రభుత్వం కేటాయిస్తుందని ఆశపడిన విద్యార్థి లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరాశే మిగిలించింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు తమ మ్యానిఫెస్టోలో మొత్తం బడ్జెట్ లో విద్యా రంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని అంటే దాదాపు 40 వేల కోట్ల పైగా నిధులు కేటాయించాల్సింది కానీ ఇప్పుడు మొట్టమొదటి బడ్జెట్లో కేవలం 7.75 శాతానికి 21,389కోట్లు



తగ్గించడం ఈ ప్రభుత్వానికి విద్యపట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందని మండిపడ్డారు ప్రభుత్వ విద్యపైన ఎందుకు ఇంత చిన్న చూపు అని విద్యను అభివృద్ధి పథం వైపు నడిపించి పేద విద్యార్థులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు ఈ విధంగా విద్యారంగం పైన చిన్నచూపు చూడటం ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసం అని అన్నారు రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం అనేది సిగ్గుచేటని ప్రభుత్వాలు విద్యార్థుల పక్షాన ఉండి విద్యార్థులకు న్యాయం చేస్తారా లేదా అని ప్రశ్నించారు ప్రభుత్వానికి విద్యారంగంపైన ఉన్న శ్రద్ధ ఏమిటో బడ్జెట్ కేటాయింపులోనే తేటతెల్లమవుతుందని ప్రభుత్వాలు మారుతున్నా విద్యారంగ సమస్యలు తీరడం లేదని ఎలక్షన్ల ముందు ఇచ్చే హామీలు అమలుకు నోచుకోవడం లేదని దీనిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు మేము విద్యకు ప్రాధాన్యత ఇస్తామని విద్యాభివృద్ధికి సరిపడా బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఈ విధంగా సగానికే పరిమితం చేయడం సరికాదని ముఖ్యంగా విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధి చెందుతుందనే ఆశతో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కానీ ప్రభుత్వం మాత్రం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా విద్యార్థి లోకానికి నిరాశ మిగల్చడం సరికాదని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం పైన దృష్టి సారించి బడ్జెట్ లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు లేదంటే ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ పైన పునరాలోచన చేసి ఎక్కువ శాతం బడ్జెట్ని విద్యారంగానికి కేటాయించాలని లేదంటే గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆగ్రహన్ని చవి చూడాల్సి వస్తుందని ఏబీవీపీ హెచ్చరిస్తుంది చేస్తుంది అన్నారు.

## వినాయక మొబైల్ షాప్ ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**కొడకండ్ల,ఫిబ్రవరి11(అక్షరం న్యూస్):**కొడకండ్ల మండల కేంద్రంలో ఆదివారం రోజున వినాయక మొబైల్ షాప్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి.అనంతరం కొడకండ్ల మండల కేంద్రంలోని సీతారాం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస వీరయ్య ప్రథమ పుత్రుడు రాంబాబు వివహాదినోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వంశీ తాత తుమ్మ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కొడకండ్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్ నాయక్,బొబ్బాల రమణ రెడ్డి, రాజేష్ నాయక్,సోమనర్సయ్య, మోహన్,రవీందర్,రమేష్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు అభివృద్దే సహకార సంఘం లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**
**- పెద్దూరు గ్రామంలో 1 కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించిన 2000 మెట్రిక్ టన్నుల గోదాం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/ ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్):** రైతు అభివృద్దే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో 1ఒక కోటి 30 లక్షల వ్యయంతో నాబర్డ్ ఏఐఎఫ్ సహకారంతో 2000 మెట్రిక్ టన్నులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ,షాపింగ్ కాంప్లె కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నాబర్డ్, ఏఐఎఫ్ సంస్థలు రైతుల అభ్యున్నతికి సహకార సంఘాల ద్వారా ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడులు సాధించి అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం సాకార సంఘం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, జడ్పిటిసి సుమిత్ర, డిసిసిబి చైర్మన్ వెంకటయ్య, డిసిఓ పత్యా నాయక్, డి సి ఏ ఓ రఘునాథరావు, సీఈఓ లక్ష్మయ్య, సింగిల్విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సీఈవో ధర్మవీర్ సహకార సంఘం సభ్యులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుడికి అండగా గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్...

**- అందరికీ ఆదర్శంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు**



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆపద అంటే నేనున్నానంటూ అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.మానవ సేవే మాధవ సేవ అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనంగా సహాయ కార్యక్రమాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కొనసాగిస్తున్నారు.ఆదివారం మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన గడ్డం రవికి కొద్దీ రోజుల క్రితం కాలు ఆపరేషన్ జరిగిన విషయం తెలిసి వెంటనే వారిని తన ఇంటికి పిలిపించి,ఆరోగ్య కారనాలను అడిగి తెలుసుకొని,రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందించి, నిమ్స్ హాస్పటల్ లో మంచి మెరుగైన వైద్యం చేయిస్తానని హామి ఇచ్చారు.సంపాదన ముఖ్యం కాదని,సమాజ సేవే తన లక్ష్యమని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తోటి వారి కష్ట సుఖాలలో సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్,శీలం మునేష్,కొండ సురేష్,రేసు సురేష్,లింగాల ఐలయ్య,మిరియాల సురేష్,సన్నీ తదితరులు పాల్గొన్నారు...

## విద్యా ప్రాధాన్య బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం

**-టిఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి - 11 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ బడ్జెట్ సందర్భంగా విద్యా రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించి రూ.21389 కోట్లు కేటాయింపు చేయటం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ లు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కేటాయింపుల మేరకు ఖర్చు జరగాలని ఆకాంక్షించారు తెలంగాణ పబ్లిక్ స్కూల్ లు ఏర్పాటు, గురుకుల పాఠశాల లకు సొంత భవనాల నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వడం శుభసూచకమని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న మేరకు విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచే విధంగా రానున్న పూర్తిస్థాయి బడ్జెట్ ఉండాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల ప్రయోజనాలను పిఆర్సి, డి ఏ వంటి అంశాలు బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం కొంత భాదించిందని పేర్కొన్నారు. బడ్జెట్ చర్చ సందర్భంగానైన పిఆర్సి అమలు మరియు ఫిట్మెంట్ లపై విస్పష్టమైన ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్టిపిసి తెలంగాణ యూనిట్‌-2 ట్రయల్ ఆపరేషన్ విజయవంతం





**జ్యోతి నగర్ ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రాజెక్ట్ యూనిట్-2 ఆదివారం ఉదయం 09:00 గంటలకు 72 గంటల పూర్తి లోడ్ ట్రయల్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మూడు రోజులపాటు 8 మెగావాట్లకు పైగా యూనిట్లో విద్యుత్ పత్తి జరిగింది. దీంతో ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి అయింది. కొద్ది రోజుల్లోనే ఈ యూనిట్లు కూడా కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్ చేస్తారు. ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం 73,874 యూనిట్లకు మరో 800 యూనిట్ల జోడిస్తారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రామగుండం తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, తెలంగాణ థర్మల్ ప్లాంట్లో పనిచేసిన ఉద్యోగులు అధికారులకు మొత్తం టీమ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు జిబి.సురేష్, సంజీబ్ సాహా, సంతోష్ తివారీ, మోహన్ రెడ్డి, అలోక్ కుమార్ త్రిపాఠి, రవీంద్ర పటేల్, సింఘా రాయ్, అనిల్ కుమార్ వేముల, పాల్గొన్నారు. ఈ ప్రధాన మైలురాయిని సాధించడంపై ఇతర సీనియర్ అధికారులు మరియు ఏజెన్సీ ప్రతినిధులు కంట్రోల్ రూమ్‌తో సహా అన్ని కంట్రోల్ రూమ్‌లను సందర్శించాడు మరియు బృంద సభ్యుల నిరంతర కృషిని అభినందించాడు.

## గౌతమేశ్వర ఆలయ పున:నిర్మాణ రెలింగ్ పనుల పూజలు ప్రారంభం

**- దాతల సహకారంతో అభివృద్ధికి శ్రీకారం**



**మంచిర్యాల బ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్):** మంచిర్యాల గోదావరినది తీరంలోని గౌతమేశ్వర ఆలయం పున:నిర్మాణ పనులను ఆలయం చుట్టు ప్రహారి రేలింగ్ నిర్మాణం పనులతో పాటు నవగ్రహాలు,నవనాగులు,దత్తాత్రేయుని ఆలయ సముదాయం నిర్మాణానికి పూజాకార్యక్రమాలను నిర్వహించారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆలయం పున:నిర్మాణం చేపడుతుండగా అందులో భాగంగానే దాత రాచర్ల రాధిక చంద్రశేఖర్ దంపతుల సహకారంతో ఆలయం చుట్టు స్టీలు రేలింగ్ నిర్మిస్తుండగా నవగ్రహాలు, నవనాగుల స్థాపనకు పలువురు దాతలు సహకారం అందిస్తున్నారు.ఆ కార్యక్రమాలలో వాసవిక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ సిరిపురం రాజేష్,క్యాబినెట్ కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ,ప్రోగ్రాంచైర్మన్ పడకంటి శ్రీనివాస్,ఆలయ డైరెక్టర్ శ్రీదేవిగౌడ్,రీజియన్ చైర్మన్ కాచం సతీష్,వాసవిక్లబ్ అధ్యక్షుడు తోట ప్రవీణ్,కోశాధికారి వుత్తూరి శివప్రసాద్,అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచర్ల చంద్రశేఖర్,అప్పాల శ్రీధర్,జోన్ చైర్మన్ అయిత శ్రీనివాస్ తో పాటు వాసవిక్లబ్ నాయకులు పాల్గొన్నారు.

**- వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం...**

**- మహిళలచే భారీఎత్తున కుంకుమ పూజలు...**

**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్):** ఆర్యవైశ్యుల కుల దైవం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలను ఆదివారం నిర్వహించారు.స్థానిక విశ్వనాథ ఆలయంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంచిర్యాల వాసవిక్లబ్,వాసవి వనితాక్లబ్,కపుల్స్ క్లబ్,యూత్ క్లబ్, టీచర్స్ క్లబ్,విజయం వేంపల్లి క్లబ్లు సంయుక్తంగా అమ్మవారికి చీర,ఒడిబియ్యంను సమర్పించి ప్రత్యేకంగా ఆ పూజాకార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో 102 గోత్రాల మహిళలచే 201 మంది మహిళలు కుంకుమపూజలను నిర్వహించుకున్నారు.

అమ్మవారి పజాగ్రికి దాతగా నరేందులు భవాని సంతోష్లు, కుంకుమ పజాసామాగ్రి దాతగా గౌరిశెట్టి ధనలక్ష్మి అనీల్, మరో దాతగా తాటిపెల్లి లక్ష్మి గురుచరణంలు సహకరించారు. ఈ కార్యక్రమాలలో వాసవిక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్టేటివ్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ సిరిపురం రాజేశ్, ముక్త శ్రీనివాస్,అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పుల్లూరి బాలమోహన్,రాచర్ల చంద్రశేఖర్,దొంతుల ముఖేష్,అప్పాల శ్రీదర్, కొంకుముట్టి వెంకటేశ్వర్లు,అక్కెనపెల్లి రవీందర్,క్యాబినెట్ కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ,రీజియన్ చైర్మన్ కాచం సతీష్,వాసవిక్లబ్ అధ్యక్షుడు తోట ప్రవీణ్,కోశాధికారి వుత్తూరి శివప్రసాద్,వనితాక్లబ్ అధ్యక్షు రాలు రేణికుంట్ల స్వప్న, కార్యదర్శి రాచర్ల రజిని,కపుల్స్ క్లబ్ అధ్యక్షులు కుడె పద్మ ఓంనమశ్శివాయ, కార్యదర్శి పల్లెర్ల శబరిశ్రీనివాస్, కోశాధికారి వెన్నంపల్లి ఉమారాణి శ్రీనివాసరావు, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయివర్ధన్, కోశాధికారి దొంతుల అఖిల్, విజయం వేంపల్లి క్లబ్ అధ్యక్షురాలు సాదు స్వప్న, కార్యదర్శి బాల శ్రీజ, కోశాధికారి పుల్లూరి స్వప్న, టీచర్స్ క్లబ్ అధ్యక్షురాలు నార్ల సరిత, కార్యదర్శి నగునూరి శిరీష, కోశాధికారి చిలువేరు శైలజ, జోన్ చైర్మన్లు అయిత శ్రీనివాస్, దైద సరిత, రీజియన్ సెక్రటరి గౌరిశెట్టి ధనలక్ష్మి, జిల్లా క్యాబినెట్ అధికారులు నలుమాసు లావణ్య, సిద్దంశెట్టి మధుశ్రీ, దొంతుల లావణ్య, వుత్తూరి రమేష్ తో పాటు అన్ని వాసవిక్లబ్ లకు సంబంధించిన నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్లను ఎస్టి జాబితాలో చేర్చాలి



**గద్వాల్ జిల్లా/అయిజ మండల/ఫిబ్రవరి11/అక్షరం న్యూస్:** మండల పరిధిలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డెర సంఘం పెద్దలు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచింది. ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు రావడం లేదు. వడ్డెర్ల బతుకులు మారి వారి జీవితాల్లో మార్పు రావాలంటే ఈ అసెంబ్లీ సమావేశలో 1,వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టిలో జాబితాలో చేర్పించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపాలి.2,చదువుకునే వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి.3,వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.4,వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.5,వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈయండి లేకుండా పనులు కేటాయించి బండ క్వారీలపై వడ్డెర్లకు పూర్తి హక్కు కల్పించాలి. 6,వడ్డెర జనాభా ప్రాతిపాదికన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వడ్డే పాండు రంగ, వడ్డే వీరేష్, మల్లయ్య,పెద్ద వీరేశ్,నాగేష్, వడ్డే కృష్ణయ్య,వడ్డే బుడ్డారెడ్డిపల్లి లక్ష్మన్న,వడ్డే మత్రి స్వామీ,వడ్డే హనుమంతు,వడ్డే బాలు, తదితరులు పాల్గొన్నారు.

# 16న జరుగు సమ్మెను జయప్రదం చేయండి



**- బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి**
**- నిరంకుశ పాలను వ్యతిరేకిద్దాం..**
**-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిలు కంచర్ల జమలయ్య గెద్దాడి నగేష్..**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్ :** ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పలు వస్త్ర దుకాణాల్లో పనిచేస్తున్నకార్మికులకు, కేంద్ర ప్రభుత్వ ,కార్మిక, ప్రజా ,వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులకు కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జములయ్య గెద్దాడి నగేష్ మాట్లాడుతూ బిజెపి కోసంప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుండి కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి దేశంలో అనుసరిస్తున్న మతతత్వ ,ఆర్థిక ,విధానాల వల్ల ప్రజల జీవనాధాయం తగ్గుతూ పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తిరిగి రాయితీల ను ప్రకటిస్తూ ప్రజలను దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తుందని చెప్పారు. గతంలో రైతులపై నిందించబడిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. చనిపోయిన 750 రైతు కుటుంబాలకు ఇప్పటికైనా నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలకంటే తక్కువ అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం నాలుగు లక్షల కోట్లు రైతులు నష్టపోతున్నారని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీల పిలుపు మేరకు ప్రజలందరూ ఈ నెల 16న జరగబోవు సమ్మెలో భాగస్వా ములై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు వీరస్వామి, త్రినాథ్ చప్పిడి కోటేశ్వరరావు సందబో యిన శ్రీనివాస్ జీవి మాల్, సీఎంఆర, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీగా ఎంపీడీఒల బదిలీలు

**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి11,(అక్షరం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి.ఆ క్రమంలో చూస్తే..రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఎంపీడీవోల బదిలీలు అయ్యారు.ఆ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా 395 ఎంపీడీవోలను ట్రాన్స్?ఫర్ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలతో ఆ ఎంపీడీవోలను బదిలీ చేసినట్లు తెలుస్తుంది.ముఖ్యంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా 132 మంది ఎమ్మార్వోలను ప్రభుత్వం ట్రాన్స్?ఫర్ చేసింది.అదేవిధంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది.అంతేగాక పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి కూడా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్?లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు.ఒకే చోటనే మూడేళ్లు పనిచేసేవారు సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తోన్న వాళ్ళను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది.ఆ తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది.




# కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్ కుమార్,దీవకొండ దామోదర్ రావు,డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు కాబోయే వధూవరులు భవ్యతేజ,శేషమనోజ్ఞ జ్యోతిలకు తమ ఆశీస్సులు అందజేశారు.లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు-చిన్నమ్మల కుమారుడు భవ్యతేజ, ముప్పలనేని శ్రీనివాస్ రావు-లక్ష్మీ రాఘవిల కూతురు శేషమనోజ్ఞ జ్యోతిల నిశ్చితార్థం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర, సంతోష్ కుమార్, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్సీ మధు తదితర ప్రముఖులు కాబోయే వధూవరులు తేజ-జ్యోతిలకు పుష్పగుచ్ఛాలిచ్చి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు నాగేశ్వరరావు -చిన్నమ్మ, శ్రీనివాస్ రావు -లక్ష్మీ రాఘవిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే,లోకసభ సభ్యులు పోతుగంటి రాములు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు, రాములు నాయక్, రైతుబంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

# డిఎంహెచ్ఓ డిప్యూటేషన్ రద్దు చేయకపోతే కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం...

**- ఎల్ హెచ్ పి ఎస్. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్**



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** డీఎంహెచ్వో డిప్యూటేషన్ను రద్దు చేయకపోతే ఫిబ్రవరి 19 వ తారీకున కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి జయప్రదం చేయాలని సంఘాల ఐక్యవేదిక పిలుపు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ పై అక్రమ కేసిన ఎత్తేయాలి. పెనుబల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అనంతరం దశరథ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటేషన్ రద్దును రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రద్దు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిఎంహెచ్ఓ డిప్యూటేషన్ రద్దు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి దీనికి సమాధానం ప్రభుత్వమే చెప్పాలన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో 66 జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. భద్రాచలంలో అడిషనల్ అడిషనల్ ట్రైబల్ శాఖలో 13 జనవరి 2023 నాడు స్టాప్ నర్సుల నియామకంపై విచారణ చేపట్టాలన్నారు. ఎస్ సి ఏ నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టాలి
హెల్త్ వెల్నెస్ కేంద్రాల పెయింటింగ్ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలన్నారు. పేరా హెల్త్ వెల్ నెస్ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఎమ్ హెచ్ పి పోస్టుల నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.డిమాండ్ల ప్రస్తుత డీఎంహెచ్వో పదవీకాలంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి శాఖమైన పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పెనుమల్లి మండల అధ్యక్షుడు పండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి గూగులోతు కృష్ణ నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు నందానాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు రవి నాయక్, బర్మవత్ మంగు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 16న గ్రామీణ బందును జయప్రదం చేయండి...




**- నిమ్మల నరసింహులు...**

జవహర్ నగర్, అక్షరంన్యూస్ : 16న గ్రామీణ బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,
యాప్రాల్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నిమ్మల నరసింహులు మాట్లాడుతూ, ఎస్ కే యం కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపుమేరకు ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలి. పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి.60 ఏళ్లు పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలి. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలి. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి డి జంగయ్య, కార్యవర్గ సభ్యులు ఎన్ చైతన్యం, సిపిఐ అల్వాల్ మండల కార్యదర్శి కే సహదేవ్, మరియు నరేంద్ర చారి, రవి, బిక్షపతి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి దుద్దెనపల్లిలో అనూహ్య స్పందన..

**- పలువురికి వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణి.**



**కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్):** ఆదివారం దుద్దెనపల్లిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. గ్రామాలల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ యాజమాని ఉడిగే విజయ రాజశేఖర్ లు తెలిపారు. ఆదివారం మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ అధ్వర్యంలో వాసుదేవా హస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు.ఈ సందర్భంగా ఉడిగే రాజశేఖర్ మాట్లాడుతూ.. మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో భవిశ్యత్ లో మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కరీంనగర్ వాసుదేవా హస్పటల్ బృందానికి,సహకరించిన వాకర్స్ అసోసియోషన్ సభ్యులకు రాజశేఖర్ దన్యావాదాలు తెలిపారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పాల్గోనగా డాక్టర్ శ్రీనివాస్ షుగర్,బిపీ,రక్త పరీక్షలు, అన్నిరకాల సాధారణ వైద్య పరీక్షలు నిర్వంచి ఉచితంగా మందులను పంపీణి చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో హస్పటల్ డాక్టర్ శ్రీనివాస్,వాకర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ కోడం కిషన్,కొండబత్తిని వీరస్వామి,వెముల శ్రీనివాస్, చందా వెంకటేశ్,కామినేని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో శ్రీకృష్ణ జ్యువెలరీ షాపు ప్రారంభం...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్:** కేసముద్రం పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ సమీపంలో ఆదివారం నాడు శ్రీకృష్ణ జ్యువెలరీ నూతన షాపును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోతు వీరు నాయక్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపులో ప్రత్యేక పూజలు నిర్వహించి బొట్టు రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకృష్ణ జ్యువెలరీ షాపులో సరసమైన ధరలకే ఆభరణాలు లభిస్తాయని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బండారు దయాకర్,హరి, జలంధర్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం



**గద్వాల్ జిల్లా/అయిజ మండల/ఫిబ్రవరి11/అక్షరం న్యూస్:**(మండల పరిధిలో అయిజ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి మంగళ హారతులతో నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయం జై వాసవి నామ సంకీర్తనతో మారుమోగింది.

అక్రమ పట్టాను రద్దు చేయండి సార్

## రెవెన్యూ అధికారులను వేడుకున్న భాదితులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 11 :** గత అనేక సంవత్సరాలుగా తమ ఆదినంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా పక్క రైతులు అక్రమంగా పట్టా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని భాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని గోవర్ధనరిగి గోపాలస్వామి గుట్ట సమీపంలోని 227 సర్వే నెంబర్ లో ముసిపట్ల ఎల్లయ్య 2ఎకరాలు, చిలువేరు రేణుక 30గుంటలు వీరి ఇద్దరికి సంభందించిన భూమిని అదే గ్రామానికి చెందిన వల్లెపు గట్టయ్య, వల్లెపు మల్లయ్య, వల్లెపు ఆగయ్య, వల్లెపు కిష్టయ్యలు తమ ఆదీనంలో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఇదేమని అడిగితే దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ భాధితులని బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. అదేవిధంగా చిలువేరు రేణుక సాగుచేసుకుంటున్న 30గుంటల భూమిలో వరి పంటను ధ్వంసం చేశారని బోరున విలపించారు. ఇదే విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ బాధితులు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి11/అక్షరం న్యూస్:** మండల పరిధిలోఆదివారం అయిజ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ నిన్న జరిగిన నూతన రాష్ట్ర ప్రభుత్వం ఈ సమావేశాలలో బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ విద్య బలోపేతం కొరకు కొఠారి కమిషన్ ద్వారా విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యాను కాపాడాలని కోరారు. వారి డిమాండ్స్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలి. యూనివర్సిటీల బలోపేతం కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించి మెస్ చార్జీలు,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి,అద్దె భవనాలకు సొంత భవనాలు నిర్మించాలి, పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలి. విద్యాశాఖ మంత్రిని నియమించాలి. కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలి. ఉన్న వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. నూతన జాతీయ విద్యా విధానం 2020 నిలిపివేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలి. విద్యాసంస్థలల్లో మతబోధనలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు చందు,చరణ్,స్తుతి కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ నీకిది తగునా?



- అసెంబ్లీ సాక్షిగా సీఎం రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారు..
- కేసీఆర్ ప్రజల హక్కులు కాపాడారు..
- కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించింది..
- అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ కు అధికారం..
- సీఎం రేవంత్ ఆరోపణలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఖండన..


**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్) :** తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.రేవంత్ ఆరోపణలను నామ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.పార్లమెంట్లో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు సమాధానం పేర్కొంటూ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన చెప్పినవి కేవలం తాత్కాలిక కేటాయింపుల ఒప్పందం మాత్రమేనని, శాశ్వతంగా తెలంగాణ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన గుర్తించాలన్నారు.ఆ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు నా పేరు పేర్కొంటూ... ఈ విధమైన ఆరోపణలు చేయడం సీఎం. రేవంత్" కు తగదన్నారు..తెలంగాణను పోరాడి తెచ్చుకున్నదే సాగు నీళ్ల కోసం... కేసీఆర్ ఎప్పుడూ తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడలేదు.తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కృష్ణా జలాలను కెఆర్ఎంబీకి అప్పజెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.అబద్ధాల పునాదుల మీద తెలంగాణలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హయాంలోనే నీళ్ల హక్కులుకృష్ణార్పణ%శీ% అయ్యాయని చెప్పారు. జనవరి 17న జరిగిన కేంద్ర ప్రభుత్వ సమావేశంలో ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రం పరిధిలోకి అంగీకరించడంలోకాంగ్రెస్ ప్రభుత్వ తీవ్ర తప్పిదం చేసిందన్నారు.కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల నిర్వహణ హక్కులు అప్పజెప్పడం తెలంగాణ జీవన్మరణ సమస్యకు దారితీస్తుందన్నారు.శాశ్వతంగా నీటి హక్కులను తేల్చిచెప్పాలని, తెలంగాణ నీటి వాటాను తేల్చిచెప్పేవరకు విశ్రమించమని తెలిపారు.ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం విషయంలోకాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత మూలంగా ప్రాజెక్టుల నిర్వహణ కేంద్రం పరిధిలోకి వెళ్లిపోయిందన్నారు.ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనే విషయంలో ప్రతిపక్షానికి కనీసం చెప్పలేదని అన్నారు.తెలంగాణ హక్కు తేలే వరకు ఉద్యమాన్ని వదిలిపెట్టమని, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల లోపే అనాలోచితంగా తెలంగాణ శాశ్వత ప్రయోజనాలకు దెబ్బకొట్టిందన్నారు. నీళ్ల హక్కులు కాపాడమంటే కేసీఆర్ ను విమర్శి%శీ% చడం పనిగా పెట్టుకున్నారని అన్నారు.గతంలో జరిగిన అనేక కేంద్ర ప్రభుత్వ, కేఆర్ఎంబీ సమావేశాల్లో ఎప్పుడూ కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీ పరిధిలోకి తేవడానికి అంగీకరించలేదని స్పష్టం చేశారు.ఇటీవలి సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీకరించినట్లు మినిట్స్ లో స్పష్టంగా పేర్కొన్నారని నామ నాగేశ్వరరావు అన్నారు.

## చిన్నారి లిఖితశ్రీని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పగడాల సురేష్, నాగమణి దంపతుల కుమార్తె లిఖితశ్రీ ఓనీల అలంకరణ వేడుక కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కేవీ), మల్లవరం తాజా మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య హాజరై ఆ చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మ వలరాజు, బొమ్మగాని రామనాథం, పడాల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అభినందించిన పోతినేని..



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా ఇన్చార్జి కార్యదర్శి యర్రా శ్రీకాంత్ హాజరై నూతన సుంకర వినయ్ సాగర్, మనీషా వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను అభినందించారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, సంపూర్ణ దంపతుల ద్వితీయ కుమారుడు సుంకర వినయ్ సాగర్ వివాహం వైరా మండలం కొష్టాల గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాచర్ల భారతి, చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, దొంతెబోయిన నాగేశ్వరరావు, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ప్రముఖ న్యాయవాది మందడపు శ్రీనివాసరావు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, సిపిఎం మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతిబోయిన నాగేశ్వరరావు, ఐద్వ జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, ప్రముఖ డాక్టర్ దారెల్లి కోటయ్య, టిడిపి నాయకులు సురేందర్, చావా కాంతారావు తదితరులు హాజరై నూతన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, సిపిఎం పార్టీ శ్రేణులు బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సారీ ఫంక్షన్లో నేతలు...







**మెదక్ బ్యూరో, శివ్వంపేట, ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జరిగిన సారీ ఫంక్షన్లో మాజీ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు గౌడ్, మాజీ వార్డు సభ్యులు అల్లీపూర్ రాజు. ఆత్మ కమిటీ డైరెక్టర్ చాకలి బాబు సాదు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## గురువు కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం అందజేత...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని నవ జ్యోతి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్ల గౌడ్ రేణుక దంపతుల కుమార్తె రమ్య వివాహం ఆదివారము జరుగగా పూర్వ విద్యార్థులు రూ.1లక్ష 55 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ నేపథ్యంలో చంద గోపి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించి వివాహ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూశారు.ఆర్థిక సహాయం అందించిన వారిలో పరిపాటి సురేందర్ రెడ్డి,పెరటి జైపాల్ రెడ్డి,గంట సోమిరెడ్డి,వేముల రాజేష్ గౌడ్,కూన ఓంకార్,ఆకుల మహేష్,ఎర్రం శెట్టి వెంకన్న,సామల దిలీప్,అనుమాండ్ల వినోద,యల్ల శీను,బొబ్బ పవన్,చింతనూరు వెంకన్న,చిలుకూరి రాజు,బేతు విజయ్,ఏదునూరి నవీన్,ఎర్రం శెట్టి మాధవి,గంధం సునీత,గంట మాధవి,చీకటి నవీన్,వేముల రాజు,బోగోజు వేణుగోపాల్,మార్గం విష్ణు,కందిపాటి శిరీష,మూరగుండ్ల వెన్నెల,గంటా మహేందర్ రెడ్డి,బోడకుంట్ల వేణు,గుండు సంధ్య,చీకటి నిర్మల,కందుకూరి స్వరూప,కందుకూరి జితేందర్,పరిపాటి మనోహరి,ఆలకుంట్ల రమేష్, వేముల విష్ణు,సింగని రాజు,పోలేటి దినేష్,పిన్ని రాము,కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి,వల్లాల సునీల్,చీకటి ప్రవీణ్,చీకటి అశోక్,గుండు రాజు,బొగ్గుల కిరణ్,కంకటి సులోచన,ఈసంపల్లి భార్గవి,కొమ్మాల మధు,గంట నవత,కందిపాటి నాగరాజు,ఇసంపల్లి ఉదయ్, ఆలకుంట్ల వీరస్వామి,మండ రాజు,భైరబోయిన మాధవి,పూజారి యాకయ్య తదితరులున్నారు...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిరియాని ప్యాకెట్లు పంపిణీ..



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో లయన్ కట్ల సురేష్ తండ్రిగారైన కీర్తిశేషులు కట్ల కృష్ణారావు 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మంలోని పాత బస్టాండు రైల్వే స్టేషన్ ల వద్ద వీధుల వెంబడి భిక్షాటన చేసుకొని జీవించే వారికి చికెన్ బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. మరొక కార్యక్రమంలో గద్వాల్ రమేష్ కుమార్తె రవళి యొక్క జ్ఞాపకార్థ కూటమి సందర్భంగా ఎండిఓ ఆఫీస్ వద్ద హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సీత, గద్వాల రవీందర్, కట్ల సురేష్, తాడికొండ రాము, నాగేశ్వరరావు, గద్వాల్ రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వదంతులు నమ్మవద్దు: ఖమ్మం వన్ టౌన్ సిఐ

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 11 (అక్షరంన్యూస్):** పోలీస్ అదుపులో చిన్న పిల్లల కిడ్నాప్ ముఠా అంటూ వస్తున్న వదంతులు నమ్మవద్దని ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్ తెలిపారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా పోలీస్ అదుపులో కిడ్నాప్ ముఠా అంటూ.... అసత్య ప్రచారాలను పోస్ట్ చేస్తూ.... ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎవరైనా ఇలాంటి పోస్ట్ లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ.. అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. నగరంలో కిడ్నాప్ అనే వార్త అభూతన కల్పన మాత్రమే నని ఎలాంటి కిడ్నాప్ కాని కిడ్నాప్ యత్నం జరగలేదని తెలిపారు. అలాంటి ఆనవాళ్ళు కూడా లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులు సోషల్ మీడియా పోస్ట్ పై విచారణ చేపట్టారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే విధిగా విచారిస్తామని, అందులో భాగంగా నగరంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు విచారిస్తున్న ఒక ఫోటోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ...తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## పి.జి.టి లో ముస్తఫాపూర్ వాసికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



**హనుమకొండ/భీమదేవరపల్లి /ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్):** తెలంగాణ గురుకుల విద్యా సంస్థల రిక్రూట్ మెంట్ బోర్డు (టిఆర్ఈఐఆర్బి) 2023 నిర్వహించిన ఉద్యోగ అర్హత పరీక్షలో గూడూరి వరుణ్ రెడ్డి మొదటి ర్యాంక్ సాధించాడు. హనుకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన వరుణ్ గ్రాడ్యుయేషన్ ములుకనూరు ఏకెవిఆర్ కళాశాలలో, బిఈడి, ఎంఏ తెలుగు, ఎంఈడి కాకతీయ యూనివర్సిటీలో చదువుకున్నాడు.గత ఏడాది టిఆర్ఈఐఆర్బి ఆగస్టు 11న పరీక్ష నిర్వహించి,ఈ నెల 9న ఫలితాలు విడుదల చేసారు. ఫలితాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ విభాగంలో మొదటి ర్యాంక్ దక్కించుకున్నాడు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించడం తో వరుణ్ రెడ్డి తల్లిదండ్రులు రాజిరెడ్డి, తిరుమల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని గురుకులంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించిన వరుణ్ రెడ్డి ని మండలంలో ప్రముఖులు,గ్రామస్తులు అభినందించారు.

## పెద్దపల్లి లోఅంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలి..

- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం
- తెలంగాణ ఎస్సీ , ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ డిమాండ్



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వపరంగా నిర్లక్ష్యానికి గురవుతున్న అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలని, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం , తెలంగాణ ఎస్సీ ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఏడు సంవత్సరాలు గడిచిన నేటికీ పూర్తి కాలేదు అన్నారు, దీనివల్ల అంబేద్కర్ భవన నిర్మాణానికి సంబంధించిన భూమి కబ్జాకు గురవుతుందని తక్షణమే జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి దళిత ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఒక ప్రకటనలో కోరారు.